



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 302 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 7 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## సెప్టెంబరు 1 నుంచి రిజిస్టర్డ్ పోస్ట్‌కు గుడ్‌బై

- ఈ నిర్ణయంతో ఎవరికి లాభం? ఎవరికి నష్టం?
- 'రిజిస్టర్డ్ పోస్ట్'కు గుడ్‌బై చెప్పనున్న తపాలాశాఖ
- సెప్టెంబరు 1 నుంచి చరిత్ర పుటల్లోకి రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీస్

6




## దేశ అభివృద్ధికి మార్గదర్శిగా కర్తవ్య భవన్

- కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన నరేంద్ర మోదీ
- గత గత 11 ఏళ్లల్లో పారదర్శకత, సున్నితమైన ప్రజా కేంద్రీకృతమైన పాలనా నమూనాను భారత్ చూసింది
- 'కర్తవ్య భవన్ దేశ అభివృద్ధికి మార్గదర్శిగా ఉండబోతుంది
- దేశానికి కీలకమైన నిర్ణయాలు ఇక్కడ నుంచే తీసుకోబడతాయి
- ఈ భవనాల ద్వారా దేశాన్ని పేదరికం నుంచి విముక్తి చేయడంలో ఓ సాధనంగా ఉపయోగపడతాయి
- వికసిత భారత్ కూడా సాకారం చేస్తుంది. కర్తవ్య అంటే కేవలం భవనం కాదు

# సింగపూర్ మంత్రులను బెదిరించారు

## వారిపై కేసులు పెడతామన్నారు.. జగన్ చేసిన నష్టం పూడ్చలేనిది
## క్యాబినెట్ భేటీలో సీఎం ఆగ్రహం



- ఆ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించారు
- దీంతో వారు సీరియస్‌గా తీసుకున్నారు
- దీనివల్లే అమరావతి పనుల్లో నేరుగా భాగస్వాములయ్యేందుకు విముఖత
- సీడ్ క్యాపిటల్‌లో పెట్టుబడులకూ అనాసక్తి
- కావాలంటే ప్రపంచబ్యాంకు ద్వారా సాయం చేస్తామంటున్నారు
- అయినా విశాఖ సదస్సుకు వచ్చేందుకు ఒప్పించాం
- ఆ దేశంతో సంబంధాల పునరుద్ధరణకు కసరత్తు
- నలుగురేసి మంత్రులతో బృందాలను పంపుతాం: సీఎం

**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

సింగపూర్‌తో దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించుకోవడంలో భాగంగా క్యాబినెట్ మంత్రులను నలుగురైదుగురు చొప్పున బృందాలుగా సింగపూర్‌కు పంపాలని నిర్ణయించాం. సింగపూర్ ప్రభుత్వం కూడా మంత్రులను పంపాలని కోరింది. వైసీపీ నేతలు రోజురోజుకూ వికృతంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలను బూతులు తిట్టడం, అసభ్యంగా వ్యవహరించడం వంటివి చేస్తున్నారు. వీటిని తిప్పికొట్టడంలో మంత్రులు ముందుండాలి. వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ సింగపూర్ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం, సింగపూర్ మంత్రులపైనే కేసులు పెడతామని బెదిరించడం వంటి చర్యలను ఆ దేశ ప్రభుత్వ పెద్దలు సీరియస్‌గా తీసుకున్నారని సీఎం - మిగతా2లో



## జీవీఎంసీ ఎన్నికల్లో సత్తా చాటిన కూటమి

- మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి.
- స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి.
- మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది.

2

# ఓటమి భయంతోనే అరాచకాలు

- అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలనే ప్రయత్నాన్ని కూటమి నేతలు చేస్తున్నారు
- 'వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణం
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదన్న సంగతి అర్థమై ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారు.
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

తన సొంత నియోజకవర్గం పులివెందులలో గత రెండ్రోజులుగా జరిగిన పరిణామాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరా తీశారు. టీడీపీ శ్రేణుల మూక దాడిలో గాయపడిన నలుగురిని బుధవారం సాయంత్రం ఆయన ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ క్రమంలో చోటు చేసుకున్న అరాచ ఘటనలను తీవ్రంగా ఖండించారాయన. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలనే ప్రయత్నాన్ని కూటమి నేతలు చేస్తున్నారని, దీనిని బలంగా తిప్పికొడదామని వైఎస్ జగన్ ఈ సందర్భంగా బాధితులకు సూచించారు. "వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణం. - మిగతా2లో

# యువత నైపుణ్యాలను పెంచుకోవాలి

## గ్రీన్ ఎనర్జీతో స్వగ్రామంలోనే ఉద్యోగం



- పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు వస్తున్నాయ్
- క్షేత్రస్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం
- సెప్టెంబరు 1న నైపుణ్యం పోర్టల్ ప్రారంభిస్తాం
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- గ్రీన్ ఎనర్జీ నైపుణ్య సదస్సులో మంత్రి లోకేశ్

**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు సొంత గ్రామాల్లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని చెప్పారు. అందుకే పవన, సౌర, రెన్యూవబుల్, పంప్డ్ స్టోరేజ్, సీబీజీ ప్రాజెక్టులపై ఎక్కువ దృష్టి సారించామన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ఫ్యూచర్- సౌర, పవన విద్యుత్‌లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య కేంద్రం' - మిగతా2లో



## ఇండియా కూటమి ఐక్యంగా ఉంది

- ఎస్ఐఆర్‌పై ఉభయ సభల్లో చర్చించాలి
- పార్లమెంట్‌లో ఎస్ఐఆర్ గురించి చర్చించాలి
- ఈ విషయంలో ఇండియా కూటమి పార్టీలు అన్నీ ఐక్యంగా ఉన్నాయ్
- "ఇండియా కూటమి పార్టీలు– బిహార్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నాయి.
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

6

## పీఎల్ఆర్ ఫండ్స్ బదిలీ
# సంగతేంటి

- ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, ఈడీ శివారెడ్డిని ప్రశ్నించిన సిట్
- లిక్కర్ స్కామ్‌లో 5 కోట్ల లావాదేవీలపై ఆరా తమకేమీ తెలియదన్న డైరెక్టర్లు
- మిథున్‌రెడ్డి పీఏ నుంచి కీలక వివరాలు రాబట్టిన దర్యాప్తు అధికారులు



**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్) అత్యంత పకడ్బందీగా ఆధారాలు సేకరిస్తోంది. వందల మందిని విచారించి, అనుమానితుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు లిక్కర్ స్కాంకు సంబంధించిన ఆధారాలు లోతుగా సేకరిస్తున్నారు. ఎక్కడా పరిధి దాటకుండా టెక్నాలజీ సాయంతో.. అనుమానితులు, సాక్షులు ఇచ్చిన సమాచారంతో.. దర్యాప్తులో లభించిన ఆధారాలతో సంబంధిత వ్యక్తులను విచారణకు పిలిచి వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఇందులో భాగంగా వైసీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ చెవిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) శివారెడ్డిని బుధవారం వారు ప్రశ్నించారు. ఆదాన్ డిస్టిలరీస్ ఖాతా నుంచి - మిగతా2లో

# యువత నైపుణ్యాలను పెంచుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

పేరుతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్వనీతి ఇనీషియేటివ్ అనే ప్రైవేటు సంస్థ సంయుక్తంగా బుధవారం విజయవాడలో సదస్సు నిర్వహించాయి. ఇందులో మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్నారు. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్–20 కంపెనీలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. నైపుణ్యం గల యువతను ప్రైవేటు సంస్థలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 1న నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. సుజ్లాన్ అనే సంస్థ ఇప్పటికే రాష్ట్రంలో రెండు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసిందని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనేది తమ లక్ష్యమన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా స్థానికంగానే మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

**160 గిగావాట్ల లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ పాలసీ**

పునరుత్పాదక విద్యుత్ 160 గిగావాట్లు లక్ష్యంగా గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుచేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దాడుల వల్ల రాష్ట్రానికి పెట్టుబడిదారులు




రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా రావడానికి వెనుకాడారని చెప్పారు. గుజరాత్‌లో సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్ చూశాక పెట్టుబడులు రావడం ప్రారంభమైందన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఇప్పటివరకూ ఎంవోయూలు చేసుకున్నామని, ఇకనుంచి ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేస్తామని చెప్పారు. 2029 నాటికి అన్ని ప్రాజెక్టులు వినియోగంలోకి వస్తాయన్నారు. ఈ ప్రాజెక్టుల అమలుకు నైపుణ్యం కలిగిన యువత కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పిస్తామన్నారు. అయితే సదస్సుకు 250 సంస్థలు వస్తాయని ముందురోజు ప్రకటించారు. సదస్సులో మాత్రం చాలా తక్కువ కంపెనీలే పాల్గొన్నాయి. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ తప్ప అధికారులెవరూ సదస్సులో కనపడకపోవడం చర్చనీయాంశమైంది. గ్రీన్ ఎనర్జీ సదస్సులో నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్ కమలాకర్‌బాబు, స్వనీతి ఇనిషియేటివ్ సీఈవో రిత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.

# సింగపూర్ మంత్రులను బెదిరించారు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు తెలిపారు. తన సారథ్యంలోని మంత్రులు, అధికారుల బృందం ఇటీవల సింగపూర్‌లో పర్యటించిన తాలూకు విశేషాలను బుధవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆయన పంచుకున్నారు. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ చేసిన నష్టం పూడ్చలేని విధంగా ఉంది. ఈ కారణంగా సింగపూర్ వారు నేరుగా రాజధాని అమరావతి పనుల్లో భాగస్వాములయ్యేందుకు విముఖత చూపుతున్నారు. నా పర్యటన ద్వారా వారితో సంబంధాలను కొంత వరకు గాడిలో పెట్టగలిగాం. కానీ రాజధాని సీడ్ క్యాపిటల్‌లో పెట్టుబడులకు గానీ, కంపెనీలను తీసుకొచ్చేందుకు గానీ వారు ఇష్టపడడం లేదు. అవసరమైతే ప్రపంచబ్యాంకు ద్వారా సహకారం అందిస్తామని చెబుతున్నారు. అయినా విశాఖపట్నంలో నవంబరులో జరిగే బిజినెస్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు సింగపూర్‌ను ఎట్టకేలకు ఒప్పించగలిగాం' అని చెప్పారు.

**క్రిమినల్స్‌తో రాజకీయాలు కలుషితం**

'క్రిమినల్స్ చాలా తెలివిమీరిపోతున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించి కలుషితం చేస్తున్నారు. ఈ పరిణామాలను దీటుగా ఎదుర్కొనేందుకు రాజకీయాల్లో ఉండే ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యర్థులకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని, పోలీసులు కూడా క్రిమినల్స్‌కు దీటుగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది' అని సీఎం అన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టడంలో మంత్రులు ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది గడిచిపోతున్నా చాలా మంది మంత్రులు ఇంకా యాక్టివ్ కావడం లేదని.. అలాంటి వారు స్పీడ్ పెంచాలని సూచించారు. చాలా మంది ఏడాది కాలంలో మంచి పనితీరు కనబరిచారని, ఇకపై మరింత దూకుడు చూపాల్సి ఉందన్నారు. మంత్రులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకుని వాటిని పూర్తి చేసేందుకు నిర్ణీత గడువు పెట్టుకుని పనిచేయాలని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను సమకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చే క్యాబినెట్ సమావేశం నుంచి ఒకరిద్దరు మంత్రులను వారి వారి శాఖల్లో పురోగతిపై మాట్లాడాలించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి సిద్ధమై రావాలని వారికి సూచించారు.

**పార్టీ అడిగి ఫొటోలు దిగుతామా?**

లిక్కర్ స్కాం నిందితుడు వెంకటేశ్ నాయుడు సీఎం చంద్రబాబుతో దిగిన ఫొటోలను చూపి వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం కూడా క్యాబినెట్ సమావేశంలో చర్చకు వచ్చింది. ఎవరెవరో వచ్చి ఫొటోలు దిగుతుంటారని వారిని నీవు ఏ పార్టీ అని అడిగి ఫొటోలు దిగలేం కదా అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వెంకటేశ్‌నాయుడు నంద్యాలకు చెందిన వాడు కావడంతో అక్కడి మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్‌తో కూడా ఫొటోలు దిగి ఉంటారని ఆయన అనగా.. వారిద్దరూ స్పందించారు. స్థానికంగా తమకు ఎవరు ఏ పార్టీవారో కాస్త అవగాహన ఉంటుందని, తమ పార్టీ కాని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరకు రానివ్వమని, వెంకటేశ్‌నాయుడితో తాము ఫొటోలు దిగలేదని స్పష్టంచేశారు. ఫొటోల విషయంలో తనతోపాటు మంత్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అంశాన్ని ఈ ఉదంతం స్పష్టం చేస్తోందని సీఎం అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు కూడా చర్చకు వచ్చింది. సుప్రీంకోర్టులో సీబీఐ కేసు విచారణ ముగిసిందని చెప్పడంపై క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్చ నడుస్తోందని సీఎం మంత్రులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాల పునర్విభజన అంశాలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం నెల రోజుల్లో తమ నివేదికను ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటో కార్మికులపై ప్రభావం పడుతుందని.. వారితో చర్చించి వారికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ క్యాబినెట్ దృష్టికి తీసుకురాగా తప్పకుండా చేద్దామని సీఎం హామీ ఇచ్చారు.

2014–19కి సంబంధించిన ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను కేంద్రంతో మాట్లాడి ఎట్టకేలకు కొలిక్కి తీసుకొచ్చామని, ఆగస్టు 25లోపు వీటన్నింటినీ చెల్లించాలని, ఈ మేరకు మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం అన్నారు. కల్లుగీత కార్మికులకు కేటాయించిన బార్లను వారికే దక్కేలా చూడాలని, బినామీల ప్రమేయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**నెలాఖరు లేదా సెప్టెంబరు మొదటివారంలో అసెంబ్లీ**

క్యాబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చ జరిగింది. ఈ నెల 15 వరకు ఏకబిగిన కార్యక్రమాలు ఉన్నాయని, ఆ తర్వాత సమావేశాలు పెడితే బాగుంటుందని పలు వురు మంత్రులు సూచించారు. దీంతో సభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఈ నెలాఖరులో లేదా సెప్టెంబరు మొదటివారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేలా రెండు ప్రతిపాదనలను సీఎంకు, లోకేశ్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు తేదీ ఖరారు కానుంది.

## విద్యార్థినికి లాప్ టాప్ అందజేత



విజయవాడ

నగరంలోని 52వ డివిజన్ నెహ్రూ బొమ్మ సెంటర్ కు చెందిన విద్యార్థినికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ లాప్ టాప్ ను బహుకరించారు. కొత్తపేటకు చెందిన సురేష్ గుమాస్తాగా పనిచేస్తున్నారు. ఇంజనీరింగ్ చదువుతున్న తన కుమార్తెకు లాప్ టాప్ ను అందించాలని అడ్డూరి శ్రీరామ్ ను కోరగా ఆయన లాప్ టాప్ ను బహూకరిస్తానని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భవాని పురం ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం అందజేశారు. అడిగిన వెంటనే లాప్ టాప్ ను అందజేయడంతో విద్యార్థిని తల్లిదండ్రులు అడ్డూరి శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నేతలు పైలా సురేష్, పచ్చిపులుసు శివప్రసాద్, మంగళపురి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్ట్స్ బుక్స్ కోసం ఎక్స్‌లో పోస్ట్.. ఎమ్మెల్యే సుజనా చొరవతో విద్యార్థునికి పాఠ్యపుస్తకాలు

విజయవాడ




క్లాసులు ప్రారంభించి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ తన కుమార్తెకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయలేదని ఓ తండ్రి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి.. ఆ విద్యార్థికి పాఠ్య పుస్తకాలు అందేలా చేశారు. ఎస్కేపీవీవీ హిందూ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్న విజయశ్రీకి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో ఆమె తండ్రి ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తెలుసుకున్న సుజనా చౌదరి స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ద్వారా విద్యార్థినికి పాఠ్యపుస్తకాలను అందేలా చేశారు. విద్యాశాఖ ఉన్నత అధికారులతో మాట్లాడిన సుజనా చౌదరి.. సమస్యను గంటల వ్యవధిలో పరిష్కారమయ్యేలా చూశారు. గత ఏడాది విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠ్య పుస్తకాలు పరిమితంగా వచ్చాయని, సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. అధికారుల సూచనల మేరకు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విద్యార్థి విజయశ్రీకి బుధవారం పాఠ్యపుస్తకాలను అందజేశారు. తక్షణం స్పందించి తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సుజనాకు విద్యార్థితో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటమి భయంతోనే అరాచకాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదన్న సంగతి అర్థమై ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారు. ఈ అనైతిక కార్యక్రమాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ బాధితులతో అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో టీడీపీ గూండాలు బరి తెగించారు. పోలీసులు చూస్తుండగానే.. ఎమ్మెల్సీ, వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్‌పై దాడికి దిగారు. ఈ దాడిలో మరో నేత వేల్పుల రాము కూడా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహా పలువురు పార్టీ నేతలు బాధితుల్ని పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ ఇద్దరితో పాటు టీడీపీ నేత బీటెక్ రవి అనుచరుల దాడిలో గాయపడ్డ సురేష్ రెడ్డి, అమరేశ్వర్ రెడ్డిలతోనూ వైఎస్ జగన్ ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## జీవీఎంసీ ఎన్నికల్లో సత్తా చాటిన కూటమి

విశాఖపట్నం

విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి. బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను కైవసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

## పీఎల్ఆర్ ఫండ్స్ బదిలీ సంగతేంటి

-మొదటిపేజీ తరువాయి

డి కార్ట్ ద్వారా పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ విషయాన్ని మిథున్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొంది. ఇవి లిక్కర్ ముడుపులేననేందుకు ఆధారాలు సేకరించిన దర్యాప్తు అధికారులు.. ఆ లావాదేవీల గురించి పీఎల్ఆర్ ఎండీ, ఈడీలను అడిగారు. ప్రాజెక్టుకు వచ్చే పోయే నిధులపై ఆరా తీశారు. అయితే ఈ వివరాలేవీ తమకు తెలియవని వారిద్దరూ స్పష్టం చేసినట్లు తెలిసింది. మరోవైపు మిథున్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడిని కూడా సిట్ ప్రశ్నించి పలు కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన మిథున్‌రెడ్డి(ఏ–4) అరెస్టయి రాజమహేంద్రవరం జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

## అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ



అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 7 ఆగస్టు 2025




www.viswamvoice.com

## రామచంద్రపురంలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం

**రు.కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి కూటమి సత్యం అన్నారు. బుధవారం రామచంద్రపురంలో పలు వార్డులకు మంజూరైన సుమారు కోటి రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు,వైస్ చైర్మన్ శివాజీ ఇతర అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా రామచంద్రపురం మున్సిపల్ అభివృద్ధి నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టారు.అందులో పట్టణంలో 6,7,10,11,12,15, 16,17,18, మరియు 27 వార్డుల్లో అభివృద్ధి శంకుస్థాపనులకు భూమి పూజ చేశారు.ముఖ్యంగా 17వ వార్డులో రూ.77 లక్షలతో సిసి రోడ్లు సిసి డ్రైన్లు,రూ.4 లక్షల 63 వేలుతో నిర్మాణం పూర్తి చేసిన సిమెంట్



రోడ్డును ప్రారంభించారు.ఏడో వార్డులో 15 లక్షల అరవై వేలు,12వ వార్డులో 16 లక్షల 30 వేలు,పదవ వార్డులో మూడు లక్షల 85 వేలు,9వ వార్డులో రూ.లక్షా 30 వేలు,15వ వార్డులో ఎనిమిది లక్షల 50 వేలు,16 వార్డులో రెండు అభివృద్ధి పనులకు గాను సుమారు తొమ్మిది లక్షలు,17,18 వార్డుల్లో సుమారు నాలుగు లక్షల పైగా నిధులు వెచ్చించారు. మొత్తం వెరసి సుమారు కోటి రూపాయల నిధులుతో భూమి పూజ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు తగిన నిధులు మంజూరు చేస్తుంది అన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులతో పాటు,ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీనెరవేరుస్తున్నా మన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో ఏడాది కాలంలోనే రామచంద్ర పురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అధికారులు ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావాలని మంచిది మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,వైస్ చైర్మన్ శివాజీ,మున్సిపల్ కమిషనర్ రాజు,డిఈ శ్రీకాంత్,ఏఈ లు సునీల్, ప్రభాకర్ రావు,ఆయా వార్డు కౌన్సిలర్లు,కూటమి పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలలో దీవాల తీసినటువంటి లులూ మాల్‌కు ఆర్టీసీ భూములా ?

**కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 137ను వెంటనే రద్దు చెయ్యాలి**

**ఆర్టీసీ కార్మికులు శ్రమతో లక్షల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించుకున్నది**

**గత పది సంవత్సరాలుగా కొత్త నియామకాలు లేవు.. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాల ద్వారా రిక్రూట్మెంట్**

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ గవర్నర్ పేట-2 డిపోను లులూ మాల్ ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్ సంస్థకు 99 సంవత్సరాలు లీజుకిస్తూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 137 రద్దు చేయాలని కోరుతూ బుధవారం నాడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రామచంద్రపురంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1932 సంవత్సరంలో మొదలైన ఆర్టీసీ సంస్థలో 27 బస్సులతో 166 మంది సిబ్బందితో మొదలైన ఆర్టీసీ సంస్థ దినదిన ప్రవర్ధమానము అవుతూ కార్మికులు ఉద్యోగులు తమ శ్రమతో కూడబెట్టి లక్షల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించుకున్నదని తెలిపారు.అయితే ఇదంతా ప్రజలు టికెట్ల రూపంలో సంస్థకు చెల్లించిన డబ్బులతో సంపాదించుకున్న ప్రజల ఆస్తి అని,ఈ కోట్లాది రూపాయ ఆస్తులను నయా ఆర్థిక విధానాలలో భాగంగా ఈ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పే విధానాలను ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధానాలను వ్యతిరేకిస్తూ రామచంద్రపురం ఆర్టీసీ డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ మీటింగ్ లో యూనియన్ సెక్రటరీ కె.వరలక్ష్మి మాట్లాడుతూ 2004 లో అద్దె బస్సులను సంస్థలో ప్రవేశపెట్టారని,అప్పుడునుండి నెమ్మదిగా మొదలై, ఈరోజుకు మొత్తం




సంస్థ ఆస్తులను ప్రైవేటు వారికి కట్టబెట్టే విధానం మొదలైందన్నారు. ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మికులను,ఉద్యోగులను తగ్గించే ప్రణాళిక అమలు చేసే విధానం మొదలు పెట్టి నేటికీ కొనసాగిస్తున్నారు అని ఆమె అన్నారు.అందువలననే సంస్థలో గత పది సంవత్సరాలుగా కొత్త నియామకాలు చెప్పటలేదని,అలానే కాలిగా వున్నా పోస్ట్ లను ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాల ద్వారా రిక్రూట్మెంట్ చేసుకుని ఏ ఉద్యోగులకి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు.అలానే నిరుద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తూ,ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటి వారికి అప్పగించే విధానాల్లో భాగంగా గవర్నర్ పేట 2 డిపోను,విద్యాధరపురం డిపోలను ప్రపంచ దేశాలలో దీవాల తీసినటువంటి లులూ మాల్ కు అప్పగించే ప్రయత్నం ఈ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అందుకే జీవో నెంబర్ 137 ను జారీ చేసేసిందన్నారు. దీనివలన ప్రజలకు,సమస్థ కి గాని, ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు వుండవు అని తెలియజేసారు.ఈ నెలలు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారని కాని ఈ పథకం సమర్ధవంతంగా నిర్వహించాలంటే కొత్త బస్సులు ఏర్పాట్లు చేసి అన్ని కేటగిరీల్లో కొత్త నియామకాలు చేస్తేనే గాని ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించవచ్చు అని అన్నారు.అలా చేస్తేనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశం వస్తుందని తెలిపారు.ఈ దిశగా కూటమి ప్రభుత్వం అలోచించి అడుగులు వేయాలని కోరారు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిసి ఆర్టీసీ ఆస్తులను లులూ మాల్ కట్టబెట్టడానికి జారీ చేసిన జీవో నెంబర్ 137 ను తక్షణమే రద్దు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.వి.ఎస్. నారాయణ, జాయింట్ సెక్రటరీ ఎస్సార్ బాబు,వైస్ ప్రెసిడెంట్ టి. రాజు,ట్రెజరర్ కే.మంగేష్ రావు,అఖిలభారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు భీమశంకరం,పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు మిగిలిన ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్య పరిష్కార వేదికే జనవాణి

**వేగుళ్ల లీలా కృష్ణ...**

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ప్రజల ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిష్కరిం చడానికే జనవాణి అని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ



లీలాకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనవాణిలో పలువురు తమ సమస్యలను తెలియచేశారు.వీరి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ అర్జీలు స్వీకరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు చెప్పిన సమస్యలను ఆయన నమోదు చేసుకున్నారు. తక్షణ పరిష్కారం కొరకు సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు అక్కల గాంధీ, పి.శివ పార్వతి, లీగల్ సెల్ ప్రతినిధి బి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ ప్రవీణ్

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణం ఏరియా ఆసుపత్రి సుపారీంటేండేంట్ డాక్టర్ ప్రవీణ్ కు వాసెక్టమి సర్జరి విభాగంలో ఉత్తమ అవార్డు



ను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతులు మీదగా అందుకున్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ డాక్టర్ ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు.అయితే విషయం తెలుసుకున్న ఏరియా ఆసుపత్రి డాక్టర్స్, స్టాప్ నర్సు మరియు వివిధ విభాగలకు చెందిన టెక్నీకల్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. డాక్టర్ ప్రవీణ్ కు ఉత్తమ అవార్డు రావడంపై మంత్రి సుభాష్ స్పందిస్తూ అభినందనలు తెలిపారు.ఆసుపత్రి అభిహృద్ధి చేయడంలో నూతన ఆలోచనలుతో కూడిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి అన్నారు.అలానే రామచంద్రపురం నియోజకవర్గం అధికార పార్టీ నాయకులు,ప్రతి పక్ష నాయకులు,ప్రజా సంఘాలు,మరి ముఖ్యంగా రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక


**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం శ్రీ కృతివెంటి పెర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జోనల్ స్థాయిలో బహుమతులు పొందడం జరిగిందని కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు.కమిషనరేట్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆర్టిఏ యాక్ట్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు జిల్లా మరియు జోనల్ స్థాయిలో పోటీలు నిర్వహించారని,రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఆర్సి కాకినాడలో మొదటిస్థానంలో సాధించగా,జోనల్ పోటీలకు రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలకు వెళ్లడం జరిగిందన్నారు.అయితే జోనల్ స్థాయిలో కూడా రామచంద్రపురం ప్రభుత్వ కళాశాల విద్యార్థి సాయి రోహిత్ వక్తృత్వం మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు.అదేవిధంగా హేమలత,చార్మిల దీక్షిత డిబేట్ మరియు వ్యాసరచన పోటీల్లో రెండవ స్థానం సాధించ్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఆర్టిఏ



కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు రాజమండ్రి తీసుకొని వెళ్ళిన డాక్టర్.ఎన్వి రమణ,షహజాది బేగం మేడం అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్





**గొల్లపాలెం కుయ్యేరు నిర్మాణ పనులు ప్రారంభం**

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ కాజులూరు మండల గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కాంట్రాక్టర్ కి పాత బిల్లులు పడని కారణంగా కాజులూరు మండలం గొల్లపాలెం – కుయ్యేరు రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో ఆ రోడ్డున వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు వారం రోజుల క్రితం అయితపూడి గ్రామ పర్యటనలో ఉన్న మంత్రి సుభాష్ దృష్టకి కూటమి నాయకులు సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ లతో మాట్లాడి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. వైసీపీ హయాంలో నాలుగేళ్లపాటు చేసిన కోట్లాది రూపాయలు బిల్లులు పెండింగ్ లో ఉన్న కారణంగా పనులు ఆపాల్సి వచ్చిందని కాంట్రాక్టర్ తెలపడంతో మంత్రి స్పందిస్తూ త్వరలోనే అన్ని బిల్లులు విడుదల అయ్యేలా చర్యచేపడతామని గొల్లపాలెం-కుయ్యేరు రోడ్డును తక్షణమే ప్రారంభించాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. అనంతరం ఆగష్టు 5వ తేదీ బుధవారం నుండి రోడ్డు నిర్మాణ పనుల్ని ప్రారంభిస్తామని మంత్రి కాజులూరు మండల ప్రజలకు, నాయకులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోడ్డు పనులు ప్రారంభించారు. జేసీబీ లతో రోడ్డు మొత్తాన్ని చదును చేస్తూ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. మంత్రి సుభాష్ ప్రత్యేక శ్రద్దతో రోడ్డుపనులు ప్రారంభమవ్వడం పట్ల కాజులూరు మండల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మండలం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆసాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బాబు సూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పట్నం 17.18.19.20 వార్డులలో బాబు సూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానీ రాజు ఇంటి వద్ద వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. నాని రాజు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన రెడ్డి చెప్పినవే చేసి ప్రజలు మనసు దోచుకు న్నారని అన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అబద్ధాల మాటలతో విజయం సాధించారని అన్నారు అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ భృతి. ఆడబిడ్డ పథకం. 50 ఏళ్లకే పెన్షన్ సదుపాయం కల్పిస్తారని అన్న మాటలు నేడు ఏమయ్యాయి అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు రెడ్డి నాగేంద్ర మని.గోవ్వాల రాజేష్. కట్టుజో సన్నాయి దాసు. 30 వార్డుల పరిశీలకుడు వేగరాజు సాయిరాజు ప్రసంగించారు. మున్సిపల్ కౌన్సిలర్లు చిత్రపు రామకృష్ణ. బండారు గోవింద్.నాయకులు షేక్ అబ్దుల్ ఖాదర్. పాలమూరి ప్రవీణ్. కాదంబరి శర్మ. చవట పల్లికొండ. చిక్కాల రవిశంకర్. యండమూరి శ్రీను. దొంగ చిన్న. కముజు రమణ గోపి రమేష్ సుంకర సుధా. కల్వకొలను ఉమా. యర్రం శెట్టి ప్రసాద్. కల్వకొలను బాబి. సూర్యకాంతం రాజు. దంతులూరి రోహిత్ వర్మ. సంసాని హరినాధరావు. దూడల వీరతాదేవి. స్వర్ణకుమారి. మొల్లేటి కనకదుర్గ. తదితరులు పాల్గొన్నారు

## జొన్నాడ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్ ):** మండల పరిధిలో జొన్నాడ గ్రామంలో తల్లి పాల వారోత్సవాలు భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా ఐసీడీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుజాతారాణి పాల్గొని ఆమె మాట్లాడుతూ అమ్మపాలు శిశువుకు అమృతంతో సమానమని, అప్పుడే పుట్టిన శిశువుకు తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టించడం ద్వారా తొలి టీకాలా పనిచేస్తుందని, రోగనిరోధకశక్తి పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ప్రతీయేటా ఆగస్టు 1నుంచి 7వ తేదీ తల్లిపాలవారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అని, అందరూ తల్లిపాల గొప్పదనంపై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం 6 గురు గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్ వారికి సీమంతపు సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా ఐసీడీఎస్ పి.డి బి శాంతకుమారి, కొత్తపేట సీడీపీవో గజలక్ష్మి, కూటమి నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబి, సూపర్వైజర్లు టి ఎన్ వి నాగలక్ష్మి, వై అరుంధతి, బి వరలక్ష్మి దేవి, ఎస్ ఫాతిమా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేశవరంలో జక్కంపూడి జయంతి వేడుకలు....




**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మండలం కేశవరంలో బుధవారం మాజీమంత్రి జక్కంపూడి రామ్మోహన రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జక్కంపూడి చిత్రపటానికి జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దూలం వెంకన్నబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసి సభ్యులు అన్నందేవుల కృష్ణ,మాజీ సొసైటీ చైర్మన్ ముక్కపాటి శ్రీను, మండల పార్టీ ఉపఅధ్యక్షులు అద్దంకి రమణ,వైసీపీ నాయకులు సలాది శివ, పెదపాటి శివ, కూసు మునియ్యా, పెదపాటి కనకం, వుండమట్ల శ్రీ శ్రీ, కుర్ర తిరపయ్య,రాయపాటి సత్యనారాయణ, విన్నకోట ప్రసాద్, అన్నందేవుల పెద్ద, చిరుకూరి బుజ్జి, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు అబ్బిరెడ్డి వీర్రాజు, ముక్కపాటి రాజు, కుర్ర వీర్రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్


# నేతన్న చేనేత హస్త నైపుణ్యానికి సలాం

మానవుడి కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ అని మనకు తెలుసు. వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత హస్తకళలకు గుర్తింపు ఉన్నది. పుట్టిన నాటి నుండి గిట్టే వరకు మన శరీరం మీద వస్త్రాలు తప్పనిసరి. మనం ధరించే వస్త్రాలు మన మానసిక, శారీరక, ఆర్థిక, సామాజిక, వ్యక్తిత్వ గుణాల స్థాయిని రుజువు చేస్తాయి. పంచె కట్టులో పురుషులు, చీర కట్టులో స్త్రీలు అందంగా, హుందాగా, ఆకర్షణీయంగా, సాంప్రదాయం ఉట్టిపడే విధంగా కనుపిస్తారు. నేతన్న చేతుల్లో మాయాజాలం ఫలితంగా సప్తవర్ణ సింగిడి రంగులు వస్త్రాలకు అందాల విందులు ఆరబోస్తాయి. నేతన్న సృజన, దారం పోగును నాట్యం చేయించగల హస్తకళా నైపుణ్యం సదా అభినందనీయం. నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడానికి సంకేతంగా గాంధీ గారు నూలు వడికే రాట్నం ముందు కూర్చొని ప్రచారం చేయడం చూసాం. నాటి చేనేత వస్త్రాల నుంచి నేటి ఆధునిక సాంకేతిక యంత్రాల వినియోగం వరకు వస్త్ర పరిశ్రమ ఊహించనంతగా అభివృద్ధి చెందడం చూస్తున్నాం. సిరిసిల్ల నేతన్న వస్త్రాలు, మంగళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగధగలు, కోట చీరల కమనీయాలు కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు నేటికీ మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తూనే ఉన్నాయి. అనాదిగా గ్రామీణ ప్రజానీకానికి జీవనోపాధిని కల్పిస్తున్నది. ఒక దారపు పోగు భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదకు నిదర్శనంగా నిలుస్తున్నది. దేశ సామాజిక–ఆర్థిక సుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇస్తున్నది. స్వతంత్ర భారతంలో చేనేత హస్తకళల ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, నేతన్నల సమస్యలకు పరిష్కారాలను వెతకడం, మన చేనేతకు అంతర్జాత గుర్తింపుకు ప్రయత్నాలు చేయడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 2015 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం చొరవతో ప్రతి ఏట 07 ఆగష్టున "జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హేండ్లూమ్ డే)" పాటించడం జరుగుతున్నది. 07 ఆగష్టు 1905న బెంగాల్ విభజనలను చేసిన బ్రిటీష్ నిర్ణయానికి వ్యతిరేకంగా కలకత్తాలో మొదలైన "స్వదేశీ ఉద్యమం" ప్రారంభానికి గుర్తుగా ఈ దినోత్సవం 07 ఆగష్టున నిర్వహించుకోవడం ముదావహం. నేడు మన చేనేత హస్తకళల పరిశ్రమతో పాటు దాని అనుబంధ రంగాల్లో దాదాపు 70 శాతం మంది మహిళలు శ్రమ చేయడం జరుగుతున్నది. భారత చేనేత పరిశ్రమపై 32 లక్షల కుటుంబాలు ఆధారపడడంతో పాటు 4.33 మిలియన్ల ఉద్యోగ ఉపాధులు కల్పించడం కొనసాగుతున్నది. నేతన్నల ఆదాయాన్ని మెరుగు పరచడంతో పాటు వారిని శక్తివంతులుగా మార్చడానికి వేదికగా ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు చెందిన 125 చేనేత సంస్థలు, 1,246 చేనేత క్లస్టర్లు నేటి జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుతుంటున్నాయి. ఆంధ్రలో 98, తెలంగాణలో 34 క్లస్టర్లు ఉన్నాయి. ప్రపంచ వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల్లో 6.9 శాతం భారతదేశమా ఉత్పత్తి చేస్తున్నది. చైనా మాత్రం 52 శాతానికి పైగా సడవస్త్ర మార్కెట్‌ను కైవసం చేసుకున్నది. చేనేత వస్త్రాల ఉత్పత్తుల్లో 95 శాతం భారతదేశమా అందిస్తున్నది. మన దేశ ఆచారాలు, వారసత్వాలను బట్టి నేతన్న చూపిస్తున్న హస్తకళా నైపుణ్యాల ప్రదర్శన వల్ల చేనేత వస్త్రాలకు ఆదరణ పెరుగుతోంది. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించాలంటే ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలి. నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా కనిపించేవి. చేనేత వస్త్రాల్లో ప్రధానమైనవిగా కాటన్, సిల్క్, ఉన్ని, ఖాదీ, పట్టు వస్త్రాలు వస్తాయి. నేతన్నకు చవకగా నూలు అందుబాటులో ఉంచడం, పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక గొడుగులు పట్టడం, వస్త్ర ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, ప్రభుత్వాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# విశ్వజనీయ మహాత్ముడు రవీంద్రుడు



జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి, రవీంద్ర నాథ్ ఠాగూర్ (మే 7, 1861 %–% ఆగస్టు 7, 1941) తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు. రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనే వారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు. రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యు దయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమణ 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.

# భారత హరిత విప్లవ పితామహుడు

భారత వ్యవసాయ రంగాన్ని శాశ్వతంగా మార్చిన మహా మానవుల్లో అగ్రగణ్యుడు డాక్టర్ పూరి వెంకట కృష్ణ స్వామినాథన్. దేశానికి హరిత విప్లవాన్ని అందించిన శాస్త్రవేత్తగా, రైతుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మార్గదర్శిగా, పౌర హక్కుల పరిరక్షకుడిగా, ఆయన వ్యక్తిత్వం విశ్వ వ్యాప్తి సాధించింది. ఆయన శాస్త్రీయ విజ్ఞానం, దూరదృష్టి, రైతుల పట్ల గల అపారమైన ప్రేమ భారత దేశాన్ని ఆహార దిగుమతి దారుడిగా ఉండే స్థితి నుంచి ఆహార స్వావలంబి దేశంగా తీర్చిదిద్దింది. 1925 ఆగస్టు 7న తమిళనాడులోని తంజావూరు జిల్లాలోని కంబం గ్రామంలో జన్మించిన స్వామినాథన్ పూర్తి పేరు మంకొంబు సాంబశివన్ స్వామినాథన్. తండ్రి ఎం.కే. సాంబశివన్ ప్రఖ్యాత వైద్యుడు. ఆయన ఆశయాన్ని కొనసాగిస్తూ వైద్యవృత్తిలో ప్రవేశించాలన్న ఆలోచన కలిగిన స్వామినాథన్, 1943లో బెంగాల్‌లో సంభవించిన తీవ్ర కరువు దృశ్యాలను చూసి చలించిపోయి, వ్యవసాయ రంగాన్ని తన జీవిత ధ్యేయంగా ఎంచుకున్నారు. మద్రాస్ యూనివర్సిటీలో ప్రాకృత శాస్త్రంలో పట్టభద్రుడైన తరువాత, న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో వ్యవసాయ శాస్త్రంలో స్పెషలైజేషన్ చేశారు. అనంతరం క్యాంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, ఆక్స్‌ఫర్డ్‌లో విత్తన శాస్త్రంపై అధ్యయనం కొనసాగించి, నార్మన్ బోర్లాగ్ ప్రభావంతో మెక్సికన్ గోధుమ వంగడాలపై ప్రయోగాలు ప్రారంభించారు. భారతదేశం 1960వ దశకంలో తీవ్రమైన ఆహార కొరతతో బిక్కుబిక్కు మంటున్న వేళ, విదేశాల నుంచి గోధుమల దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటువంటి సమయంలో నార్మన్ బోర్లాగ్ అభివృద్ధి చేసిన పొట్టి గోధుమ జాతులను భారత భూముల కనుగుణంగా మార్చి, దేశ వ్యాప్తంగా అధిక దిగుబడి విత్తనాలను అభివృద్ధి చేసి, రైతులకు అందించడంలో స్వామినాథన్ కీలకపాత్ర పోషించారు. ఇందిరా గాంధీ ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించిన ఆయన సూచనలతో దేశవ్యాప్తంగా హరిత విప్లవం విస్తరించ గలిగింది. గోధుమలతో పాటు బియ్యం, మక్క, జొన్న వంటివి కూడ అధిక దిగుబడిగా పండించ గలగడం వల్ల దేశం ఆహార భద్రత పరంగా స్వయం సమృద్ధిని సాధించింది. వ్యవసాయ ఉత్పాదకత పెరిగినా, అది రైతుల జీవితాల్లో అనుకూల మార్పులు తీసుకు రావలసిన అవసరాన్ని గుర్తించిన స్వామినాథన్, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడంలో పాలకులకు మార్గనిర్దేశం చేశారు. 2004లో ఏర్పడిన రైతులపై జాతీయ సంఘానికి (%చీఞఅశీఞఖ్రీ జశీఎఙఅంంఅశీఅ శీఅ ఖీఞతీఎవతీం%) అధ్యక్షత వహించిన ఆయన సూచనల తోనే వెలువడిన నివేదికలు "స్వామినాథన్ కమిషన్" నివేదికలుగా ప్రసిద్ధిపొంది, నేటికీ రైతు ఉద్యమాలకు ఆధారంగా నిలిచాయి. ఆ నివేదికల్లో సూచించిన కనీస మద్దతు ధర (%మీఞా%) విధానం, రైతుల ఆదాయ భద్రతకు అవసరమైన చట్టపరమైన హామీ, సాగు భూమి పరిమితులు, వ్యవసాయ రుణ భారం, నీటి వనరుల సమగ్ర విధానం వంటి అంశాలు విపరీత ప్రాధాన్యతను సంపాదించాయి. హరిత విప్లవ ఫలితంగా ఉత్పాదకత పెరగడం వలన రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరిగి, పర్యావరణానికి, భూమికి హాని కలుగుతున్నదీ ఆయన ముందుగానే గుర్తించారు. అందుకే 1990లో "సతత హరిత విప్లవం" అనే భావనను ప్రతిపాదించారు. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు నేల ఆరోగ్యాన్ని, నీటి వినియోగ సమర్థతను మెరుగు పరచే విధానాలపై దృష్టి కేంద్రీకరించింది. ఈ సిద్ధాంతంతో వ్యవసాయాన్ని దీర్ఘకాలికంగా సుస్థిరంగా కొనసాగించ వచ్చున్న భావనను ప్రచారంలోకి తెచ్చారు. మద్రాసులో స్థాపించిన ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ గ్రామీణ శాస్త్రీయ పరిజ్ఞాన వికేంద్రీకరణకు, జీవవైవిధ్య పరిరక్షణకు, మహిళల అర్థిక శక్తి వృద్ధికి, పేదల జీవితాలలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఎంతో కృషి చేసింది. ఇదే సమయంలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలకు ఆయన సేవలందించారు. స్వామినాథన్ జీవితంలో అనేక గౌరవాలు వరుసగా వచ్చాయి. పద్మశ్రీ (1967), రామన్ మెగసెసే అవార్డు (1971), పద్మభూషణ్ (1972), పద్మవిభూషణ్ (1989), ప్రపంచ ఆహార బహుమతి ఔశీతీశ్రీస ఖీశీశీస ౹ాతీఅఓవ తొలి విజేతగా (1987), ఇందిరా గాంధీ శాంతి బహుమతి (1999), ఫోరిన్ అసోసియేట్ ఆఫ్ యుఎస్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వంటి పురస్కారాలు ఆయన సేవలకు గుర్తింపుగా లభించాయి. చివరికి 2024లో భారత ప్రభుత్వం ఆయనకు మరణానంతరంగా అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"ను ప్రకటించింది. ఇది దేశ వ్యవసాయానికి చేసిన అపూర్వ సేవలకు భారత జనత ఇచ్చిన మహోన్నత కృతజ్ఞత. 2023 సెప్టెంబరు 28న 98 సంవత్సరాల వయస్సులో స్వామినాథన్ మద్రాసులో తుదిశ్వాస విడిచారు. భారత వ్యవసాయ రంగానికి గానే కాక, రైతు జీవితానికి, సమాజానికి, భవిష్యత్ ఆహార భద్రతకు ఆయన చూపిన మార్గం చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఆయన నమ్మకం – "వ్యవసాయం అనేది కేవలం ఆహార ఉత్పత్తికి మాత్రమే కాదు, అది జీవన విధానానికి మూలాధారం" అనే సిద్ధాంతం నేటి సమస్యల సమాధానాల్లో వెలుగు చూపిస్తోంది. పూరి వెంకట కృష్ణ స్వామినాథన్ గారు ఒక శతాబ్దపు శాస్త్రవేత్త మాత్రమే కాక, సార్వభౌమ రైతు హక్కుల చైతన్య దాతగా భారత చరిత్రలో అక్షరాల చిరస్థాయిగా నిలిచిపోతారు.

## భారీగా పెరుగుతున్న బంగారం ధరలు

బంగారం ధరలు ఆల్ టైం రికార్డు స్థాయిని తాకిన నేపథ్యంలో బంగారు ఆభరణాల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పెరిగిన ధరలను చూస్తే.. 10 గ్రాముల గోల్డ్ చైన్ కొనుగోలు చేయాలంటే కనీసం లక్ష రూపాయల. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చుతగ్గులకు లోవుతుంటుంది. ఒక రోజు స్వల్పంగా తగ్గితే మరో రోజు అంతకు రెండు, మూడింతలు పెరుగుతుంది. గతంలో 90 వేల రూపాయల వరకు ఉన్న బంగారం ధరలు.. ఇప్పుడు ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. తగ్గినట్లే తగ్గి భారీగా ఎగబాకుతోంది. తాజాగా ఆగస్టు 6వ తేదీన తులం బంగారం ధర భారీగా పెరిగింది. మంగళవారంతో పోల్చుకుంటే తులం బంగారంపై 900 రూపాయల వరకు పెరిగింది. గత రెండు రోజుల కిందటి ధరను చూస్తే తులంపై ఏకంగా 1500 రూపాయల వరకు పెరిగింది. ఇలా రెండు, మూడు రోజుల దరలను పరిశీలిస్తే తులంపై దాదాపు 3 వేల రూపాయలకుపైగానే పెరిగింది. ఇలా రోజురోజుకు పెరుగుతూపోతే సామాన్యులకు భారంగా మారనుంది. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,710 ఉంది. అదే 18 గ్రాముల ధర 76,680 వద్ద కొనసాగుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,0,2380 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,860 ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది.

# మాధవ సేవ పేరుతో 'మరో దోవ'

## వృద్ధులు,వితంతువుల సహాయం పేర మండలంలో భారీగా విదేశీ నిధుల దుర్వినియోగం
## స్థానిక పిల్లలను అనాథలుగా చూపుతున్నారని ఆరోపణ
## నిధులు సమకూర్చు కోవడానికి మూలమైన వృద్ధులే ఇంటి పని మనుషులు
## దీనులకు మంచి చేయాలనే సంకల్పం, స్వార్థపరుల పాలిట కల్పవృక్షం

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** "మానవ సేవే మాధవ సేవ" అనే సంకల్పం తో, వృద్ధుల,వితంతువుల క్షేమం కొరకు, వారికి ఉండే కనీస ఆర్థిక అవసరాలను తీర్చి. కూడు,గూడు ఇచ్చి సహాయ పడాలనే, మంచి ఉద్దేశ్యంతో ఇతర దేశాల్లో స్థిరపడిన భారతీయులు లేదా విదేశీ పౌరులు, ఇతరులు విరాళాలు సేకరించి,వాటిని నిధులుగా మలిచి, అవసరమైన వృద్ధుల సహాయక కార్యక్రమాల నిమిత్తం ఆ అవసరాలను తీర్చడానికి యదార్థం గా, నమ్మకంతో పని చేసే సేవా సంస్థల ద్వారా ఆ నిధులను, అవసరంలో ఉన్న వృద్ధులు, వితంతువులకు అందించడానికి ఎన్నుకుని,వారి సేవలను గమనించి, ఖర్చులు వివరాలు సమర్పించాలని ఆదేశిస్తూ సేవా సంస్థల బ్యాంక్ ఖాతాలలో,నగదు జమ చేస్తూ విదేశాల నుండి ఆయా కార్యక్రమాలకు సహకరిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. కాగా మండలంలో కొందరు స్వార్థపరులు అక్రమ సంపాదనకు అలవాటు పడి, సులువుగా డబ్బు సంపాదించడానికి, నకిలీ సంస్థలను ఏర్పాటు చేసుకుని,తమ సేవా సంస్థల ద్వారా అనాథలకు,వితంతువులు, వృద్ధులను ఆదరించి, వారి బాగోగులు చూసుకుంటూ వారికి ఎనలేని సేవలు చేస్తున్నామని చెప్పుకుంటూ, విదేశీయులకు మెయిల్,వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాం ల ద్వారా ఫోటోలు పంపిచి, వారిని నమ్మించడానికి స్థానికంగా ఉంటున్న కొంతమంది వృద్ధులను పిలిపించి, వారికి ఒక పూట భోజనం ఏర్పాటు చేసి, వారికి ఫోటోలు తీసుకుని అనంతరం వారి స్వగృహాలకు వారిని పంపిస్తూ,విదేశాల నుండి వచ్చిన నిధులలో కొంత మొత్తాన్ని అర్హులే కాని వారికి ఉపయోగించి, అధిక మొత్తంలో ఖర్చులు చూపిస్తూ, అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇతర అవసరాలకు ఆ నిధులను మళ్లించడం తో పాటు, సొంత అవసరాలకు వాడుకుంటూ, విదేశీయులు మంచి



మనసుతో పంపిస్తున్న నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

### యధార్థం గా సేవ చేసే వారికి అందని ఆదరణ

కుటుంబమంతా ఉండి, ఆర్థికంగా స్థిరంగా ఉండి, ప్రభుత్వం ద్వారా అన్ని విధాల రాయితీలు పొందుతున్న స్థానికులను అనాధలుగా, వితంతువులుగా,ఎవరూ తోడు లేని వృద్ధులు గా చూపిస్తూ, అవసరమే లేని వారికి కొంత సేవ చేసి, అధిక మొత్తంలో విదేశీ నిధులు దోచుకుంటున్న అవినీతి పరులవలన, సమాజంలో పలు కారణాలతో కుటుంబాలకు దూరమై, వేదన పడుతున్న వృద్ధులు, అభాగ్యులకు సహాయపడే నిజమైన సేవాభావం కలిగిన సంస్థలకు సహాయం అందకుండా పోతుంది. ఎందుకంటే ఆ మొత్తంతో వారు అనేకులకు అవసరమైన సంరక్షణ, వైద్య సహాయం, ఆర్థిక సహాయం కూడా అందించవచ్చు. అలా లేకపోవడంతో సమాజంలో చాలామంది వృద్ధుల ఆరోగ్యం, జీవనశైలి పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

### అందుకే విదేశీ విరాళాల స్వీకరణ చట్టం

వృద్ధుల, అభాగ్యుల సహాయం పేరుతో నిధుల దుర్వినియోగం అధికమవుతుంది అని సెప్టెంబర్ 2020లో కేంద్ర ప్రభుత్వం విదేశీ విరాళాల స్వీకరణ ను నియంత్రించే చట్టంలో అనేక తీవ్రమైన మార్పులను ప్రతిపాదించింది అంటే ఆ తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఈ ప్రతిపాదనలో ముఖ్యంగా నిధుల వినియోగాన్ని పర్యవేక్షించడానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్జీఓలు ఇతర సంస్థలు నిధులను ఉపయోగించే విధానం పారదర్శకంగా ఉండాలనేవి ప్రాముఖ్యమైనవి. ప్రధానంగా వృద్ధులను సంరక్షించడానికి బాధ్యత వహించే వ్యక్తి, ఆ సీనియర్ పౌరుడిని విడిచి పెట్టినట్లు తేలితే, 3 నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.5,000 వరకు జరిమానా లేదా రెండూ విధించ బడతాయని ఈ చట్టం నిర్దేశిస్తుంది. కాగా మండలంలో కొందరు తమ సంస్థ ద్వారా వృద్ధాశ్రమం పేరుతో, వృద్ధులను పోషిస్తున్నట్లు చూపిస్తూ వారిచేత ఇంటి చాకిరి చేయిస్తున్నారని, కుటుంబమంతా ఉండి అనాధలు,వితంతువులు కానివారిని సైతం దిక్కులేని వారని చెప్తూ, వారిని పోషిస్తున్నామని,వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని చెప్పుకుంటూ, తప్పుడు లెక్కలు చూపిస్తూ విదేశీయుల నుండి కాసులు దండు కుంటున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అదనపు కట్నం కావాలని దాడి చేసి తీవ్ర గాయాలు చేసిన భర్త

## భార్యను కాపురానికి రావద్దంటూ కొట్టి వేధిస్తున్న భర్త,అత్తమామలు
## సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నానంటూ మోసం చేసి వివాహం చేసుకున్న ఘనుడు
## నిందితుడిని అరెస్టు చేసి బాధిత మహిళలకు న్యాయం చేయ్యాలి : డాక్టర్ ఖండవల్లి లక్ష్మి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆడపిల్ల పుట్టిందని భార్యను కాపురానికి రావద్దంటూ వేధింపులకు గురి చేస్తున్న భర్త, అత్తమామలను వెంటనే అరెస్ట్ చేసి వివాహిత మహిళకు న్యాయం చేయాలని హూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లిలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నరేంద్రపురం గ్రామానికి చెందిన దేగల గంగాధర్, దేగల వరలక్ష్మిల కుమార్తె ప్రగడ వర్ధినీలక్ష్మికి గోకవరం మండలం వీర్లంక పల్లి గ్రామానికి చెందిన ప్రగడ నాగేంద్రబాబు, ప్రగడ మంగాదేవి కుమారుడు ప్రగడ నాగ దుర్గారావుకు 2022 సంవత్సరంలో వివాహం జరిగినట్లు ఆమె తెలిపారు. వివాహ సమయంలో కట్నంగా 2 ఎకరాల పొలం, 30 లక్షల నగదు,30 కాసుల బంగారు నగలు,రూ 5 లక్షల ఆడపడుచు కట్నంగా ఇచ్చినట్లు వివరించారు. 18 నెలలు కాపురం సక్రమంగా జరిగిందని, తర్వాత ఆడపిల్ల పుట్టిందని కాపురానికి రావద్దంటూ భార్య




ప్రగడ వర్ధిని లక్ష్మిని భర్త ప్రగడ నాగ దుర్గారావు తోపాటు అత్తమామలు వేధింపులకు గురిచేస్తూ ఇంటి నుంచి బయటకు గెంటివేశారని వివరించారు. దీనిపై కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు. అయితే తన కుమార్తెకు తండ్రిని చూపించాలని ఉద్దేశంతో ప్రగడ నాగ దుర్గాప్రసాద్ ఇంటికి కుమార్తెతో వెళ్ళగా భర్త అత్తమామలు మరి కొంతమంది కలిసి వివాహిత వర్ధిని లక్ష్మినిపై దాడి చేసి గాయాలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహ సమయంలో తాను హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ ఉద్యోగం చేస్తున్నట్లు నమ్మించి పెళ్లి చేసుకున్నాడని తెలిపారు. పెళ్లయినప్పటి నుంచి పని పాటు లేకుండా ఇంట్లోనే ఉంటూ బెట్టింగ్ గేములు ఆడుతూ బెట్టింగుల్లో నష్టపోయి తనకు మరింత అదనపు కట్నం కావాలని వేధింపులకు గురి చేసేవాడని ఆరోపించారు. బాధిత మహిళ వర్ధిని లక్ష్మి కి సరైన న్యాయం చేసి ఆమె కాపురం నిలబెట్టాలని కోరారు. వర్ధిని లక్షిపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖండవల్లి లక్ష్మి డిమాండ్ చేశారు. పసిపాపతో ఉన్న తన కుమార్తెకు న్యాయం చేయాలని వర్ధిని లక్ష్మి తల్లిదండ్రులు వేడుకున్నారు. మహిళకు సరైన న్యాయం జరగకపోతే హూమన్ రైట్స్ , మహిళా సంఘాలతో ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# నగరంలో దేవాదాయ కమిటీల నియామకం

- దేవాలయాల అభివృద్ధికి పాటుపడాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైకాపా ప్రభుత్వం మాదిరిగా తమ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగి ఉంటే గడచిన ఈ ఏడాదిలో రాజమండ్రి సెంట్రల్ జైల్ నిండిపోయి ఉండేదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. కానీ తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పాలన సాగిస్తోంది పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో తన విజయానికి కష్టపడి పనిచేసి 73 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలిపించిన కూటమి లోని టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు అందరూ నాయకులుగా ఎదగాలని, అందరికీ సముచిత స్థానం కల్పించాలన్న ఆలోచనతో నగరంలోని ఆయా దేవస్థానాల కమిటీల్లో వారికి చోటు కల్పించామని వెల్లడించారు. నగరంలో 14 ఎండోమెంట్ కమిటీలు ఉంటే వాటిలో నాలుగు కమిటీలకు ప్రభుత్వ ఆమోదం వచ్చిందని, మరో రెండుమూడు రోజుల్లో మరో నాలుగు కమిటీలకు ఆమోదం రానుందన్నారు. ఈ మేరకు తిలక్ రోడ్డు లోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కమిటీలు వేయడంవల్ల దేవాలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని, కమిటీ ఉండడం వల్ల అన్ని విధాలుగా కూడా దాతలు ముందుకొస్తారని పేర్కొన్నారు. నాళం భీమరాజు వీధిలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా మద్ది నాగ పూర్ణ వెంకట సత్యనారాయణ, సారంగధరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా కె.వి.డి.ఎస్.వి.చౌదరి, నేషనల్ సీనియర్ బేసిక్ స్కూలు కమిటీ చైర్మన్ గా చింతా జోగి నాయుడు, కోరుకొండ రోడ్డు లోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ఏడిద వీర వెంకట దుర్గా ప్రసాద్ నియమితులయ్యారని ఆయన చెప్పారు. ఈ నాలుగు దేవస్థానం



కమిటీలు రెండు మూడు రోజుల్లో ప్రమాణ స్వీకారం చేస్తాయని ఆయన చెప్పారు. అలాగే శ్రీ ఉమా మార్కండేయ స్వామి దేవస్థానం చైర్మన్ గా మదన్ సింగ్ రాజ్ పురోహిత్, శ్రీ శ్యామలాంబ దేవస్థానం చైర్మన్ గా కడియాల వీరభద్రరావు, శ్రీ పందిరి మహాదేవుడు సత్రం చైర్మన్ గా రెడ్డి మణేశ్వరరావు, జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా దాసరి గురునాధరావు నియమితులయ్యారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. త్వరలో ఈ కమిటీలు కూడా ప్రమాణ స్వీకారం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ కమిటీలు భక్తుల నమ్మకం, విశ్వాసం పొందేలా పనిచేయాలని ఆయన సూచించారు. గత వైసీపీ పాలనలో మార్కండేయ స్వామి దేవస్థానంలో క్షమించరాని పాపాలు చేశారని ఆయన ఆరోపించారు. రెండేళ్ల కాలపరిమితితో ఈ కమిటీలు పని చేస్తాయని, మరో రెండేళ్ళకు మళ్ళీ కొత్తవారితో కమిటీలు వేస్తామని ప్రతి కమిటీ లోను పదినుంచి పదకొండు మంది సభ్యులు ఉంటారని తద్వారా నాలుగేళ్లలో సుమారు 280 మందికి అవకాశం కల్పించినట్లవుతుందని ఆయన చెప్పారు. మద్యం స్కాంపై సిట్ తనపని తాను చేసుకు వెళుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తప్పు చేయలేదనుకుంటే వైసీపీ వారు న్యాయ పోరాటం చేయవచ్చని, గతంలో చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన తన తప్పు లేదని ఆయన న్యాయపరంగా పోరాటం చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగివుంటే ఈ ఏడాది కాలంలో రాజమండ్రి సెంట్రల్ జైలు వైసీపీ వారితో నిండి పోయేదని, వారి కోసం మరో జైలు కట్టాల్సి వచ్చేదని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు, పవన్ సంఖ్యతతో ఉన్నారని ఆయన అన్నారు. వైసీపీ గ్రౌండ్ స్థాయిలో జీరో అయిపోయిందని, వారి కార్యక్రమం ద్వారా జనంలోకి వెళితే ప్రజలు వారిపై తిరగబడుతున్నారని అందుకే ఆ పార్టీ కార్యక్రమం అర్థాంతరంగా ముగిసిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. మార్గదర్శి చిట్ ఫండ్స్ కేసు కోర్టు కొట్టివేసిందని, తమపై నమోదు చేసిన కేసు కూడా అలాంటిదేనని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరిపిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. నెలాఖరు నాటికి 5,500 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని, త్వరలో 9,600 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు. టిడ్కో గృహాలు త్వరలో లబ్దిదారులకు అందచేస్తామని ఆయన చెప్పారు. బూరుగుపూడి ఆవ భూమిలో వైసీపీ నాయకులు భారీ స్కాం చేశారని ఆనాడే అప్పటి రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎంపీ మార్గాని భరత్ గొడవ పడ్డారని ఆయన గుర్తు చేశారు. దేవీచౌక్, పుష్కర ఘాట్ రాళ్ళ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, దోషులు తేలాక అక్కడ సిసి రోడ్డు వేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీను, దొండపాటి సత్యంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, పి నాగేంద్ర, కంటిపూడి శ్రీనివాస్, కొల్లి బుజ్జి, శెట్టి జగదీష్, మొకమాటి సత్యనారాయణ, అడబాల రామకృష్ణ, దాస్యం ప్రసాద్, ఆడారి లక్ష్మీ నారాయణ, చాపల చినరాజు, అక్కిరెడ్డి ప్రసాద్, భాష లిమ్రా తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి ప్రజా సమస్య పోరాట యోధుడు...

వైసిపి కార్యాలయంలో జక్కంపూడి 72వ జయంతి వేడుకలు...




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** జక్కంపూడి రామ్మోహన్ రావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన పోరాట యోధుడని, నేటి యువత జక్కంపూడిని ఆదర్శంగా తీసుకోవాలని వైయస్సార్ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు పేర్కొన్నారు. మండపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి వేడుకలు కర్రీ పాపారాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్రీ పాపారాయుడు మాట్లాడుతూ, జక్కంపూడి రామ్మోహన్ రావు నిరంతర పోరాటయోధుడన్నారు. ఉక్కు మనిషిగా పేరు పొందిన నాయకుడన్నారు. ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. కో-ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో అత్యంత సన్నిహితంగా ఉన్న వ్యక్తుల్లో జక్కంపూడి ఒకరని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని తూర్పుగోదావరి జిల్లాలో బలోపేతం చేయడంలో ఆయన కృషి అమోఘమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండపేట మండల పరిషత్ అధ్యక్షులు ఉండమట్ల శ్రీనివాస్, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, వైసిపి టౌన్, రూరల్ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, అడబాల బాబ్జీ, నాయకులు పలివెల సుధాకర్, మట్టపర్తి గోవిందరాజు, పెంకే గంగాధర్, శెట్టి నాగేశ్వరరావు, సిరిపురపు శ్రీనివాస్, పంపన శ్రీను, సాధనాల శివ భగవాన్, జొన్నపల్లి సత్తిబాబు, మెండు మురళీ, ముక్కా దాలియా, పెంకే వెంకట్రావు, వల్లూరు రామకృష్ణ, మేడిశెట్టి సూర్య భాస్కర్ రావు, కోనాల బోస్, ప్రెస్ వెంకటరావు, డి. సత్యనారాయణ రెడ్డి, విసిపిరెడ్డి శివ, వాసం శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బూరుగుపూడిలో ఘనంగా జక్కంపూడి 72వ జయంతి వేడుకలు.

- కంటే ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** జననేత మాజీ మంత్రివర్యులు స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం బూరుగుపూడిలో కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో స్వర్గీయ రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రామ్మోహన్ రావు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన భౌతికంగా మన దగ్గర లేనప్పటికీ జక్కంపూడి రామ్మోహన్ రావు ట్రస్ట్ పేరున ప్రజలకు నిరంతరం సేవలు అందుతున్నాయన్నారు. మాజీ సర్పంచ్ వైఎస్ఆర్సిపి నాయకులు కంటే సత్తిబాబు చేతుల మీదుగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయంబినటరాజన్.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని బూరుగుపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వార్షిక మరమత్తుల నిమిత్తం 33/11 కేవీ బూరుగుపూడి సబ్ స్టేషన్ పరిధిలోని ఈ కింది గ్రామాల్లో గురువారం విద్యుత్కు అంతరాయం ఏర్పడనున్నట్లు రాజమహేంద్రవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కోరుకొండ మండలంలోని బూరుగుపూడి, బుచ్చింపేట,గుమ్ములూరు, దోసకా యల పల్లి గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునని తెలియజేశారు.విద్యుత్ వినియోగదారులు ఆసౌకర్యమును గమ నించి, డిపార్ట్ మెంట్ వారికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

## తల్లి పాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లి పాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని జీఎస్ఎల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ గీత ప్రవీణ అన్నారు.తల్లి పాల వారోత్సవాలలో భాగంగా భుదవారం రాజేంద్రనగర్ సచివాలయం నందు జీఎస్ఎల్ నర్సింగ్ కాలేజీ ఆధ్వర్యంలో పన్నెండు కుళాయిల సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవిప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలో తల్లి పాలు పడితే బిడ్డ జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు.తల్లి పాల ఆవశ్యకతను తెలియజేస్తూ జీఎస్ఎల్ కళాశాల వారు చూపించిన స్క్రిప్ట్ చాలా బాగుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జీఎస్ఎల్ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె విజయ పల్లవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి మాలిని, ఈబినేజర్,శాంతి ప్రియ,యూపీహెచ్సీ హెచ్వీ డీడీ భవానీ,ఏఎన్ఎమ్ లు,అంగన్వాడీ టీచర్స్, ఆశాకార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.



# వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్‌చే వృద్ధాప్య పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక వి.టి.డిగ్రీ కళాశాల ఆనందా గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన వృద్ధులకు పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బత్తిన రామ్ ప్రసాద్ మోహనరావు (శ్రీ లక్ష్మీ నరసింహ బ్లాక్ స్మిత్ వర్క్స్ అధినేత, ఆటోనగర్),,చలపరెడ్డి రాజు(శ్రీ దుర్గాభవాని గ్యాస్ వెల్డింగ్ వర్క్స్ అధినేత, ఆటోనగర్),దుబ్బిరెడ్డి దుర్గాప్రసాద్ (శ్రీ శ్రీనివాస గ్యాస్ వెల్డింగ్ వర్క్స్ అధినేత ఆటోనగర్)కోడిదాస్ వీరబాబు (శ్రీ వీర వెంకటలక్ష్మీ బ్లాక్ స్మిత్ వర్క్స్ అధినేత, ఆటోనగర్)లను గీసాల బాపూజీ వేదిక మీదకు ఆహ్వానించారు.ముఖ్య అతిథులను క్లబ్ మాజీ అధ్యక్షుడు దుబ్బిరెడ్డి వెంకట్రావు సభకు పరిచయం చేశారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ సంస్థ ఇటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలను చేయాలని, దానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని,గత పద్నాలుగు సంవత్సరాల నుంచి నిర్విరామంగా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని అభివర్ణించారు.కెనడాలో నివాసం ఉంటున్న డాక్టర్ సంధ్య చీపురుపల్లి,వారి మిత్రబృందం కలిసి మార్టిన్ తమిళ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా నిర్వహించిన సమ్మర్ పిక్నిక్ క్యాంపులో వసూలైన రూ.30,000 మొత్తాన్ని క్లబ్ ద్వారా ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రతిభ కలిగిన ముగ్గురు బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనంగా అందచేశారు.80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.40,000 క్లబ్ తరుపున ముఖ్య అతిథుల చేతుల మీదుగా పింఛన్ల రూపంలో అందచేశారు.క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగాభవాని మిత్రురాలు కొత్త రాజ్య విజయలక్ష్మి విద్యానిధికి విరాళంగా క్లబ్ కు రూ.5,000 అందచేశారు.అల్పాహారాన్ని రొక్కంఅప్పారావు, అన్నవితరణను బత్తిన రామ్ ప్రసాద్ మోహనరావు అందచేశారు.ముఖ్య అతిథులను క్లబ్ సభ్యులు శాలువ, పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భేరి రత్నాంబ లంకే శ్రీదేవి మోగల్తూరు దుర్గ ఉప్పులూరి కాశీ విశ్వనాథం, ఆదిరెడ్డి రామకృష్ణ,గీసాల బాపూజీ, శీలం రామకృష్ణ,బాబ్జీ రామకృష్ణ,చల్లా సత్తిబాబు,అనసూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అంతా క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగింది.

# సాంఘిక సంక్షేమ కాలేజ్ బాలుర హాస్టల్ (1)లో రెగ్యులర్ వార్డెన్, సిబ్బందిని నియమించాలి

**వసతి గృహంలో సుదీర్ఘ కాలంగా ఇంచార్జ్ వార్డెన్స్ ఉంటూ దోపిడి**

**కూటమి ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు సమస్యలు పరిష్కరించాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**రాజమహేంద్రవరం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో పీడీఎస్యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యం లో డీఎస్సీ డబ్ల్యు అండ్ ఈ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.దీనిలో పిడిఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం కాలేజీ బాయ్స్ హాస్టల్ (నెం.1) కు పర్మినెంట్ హెచ్ డబ్ల్యు ఓ,క్లాస్ 4 సిబ్బంది పూర్తిగా లేకపోవటం అనేక సమస్యలు ముందుకు వస్తున్నాయి. పెరుగుతున్న ధరల కనుగుణంగా మెస్ అండ్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని ,హాస్టల్ లో లైబ్రరీ ఏర్పాటు చెయ్యాలని ,రెగ్యులర్ గా ప్రతి నెలలో మెడికల్ చెకప్ లు నిర్వహించాలని కోరుతూ ఈ సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తూ, రాజమహేంద్రవరం కాలేజీ బాయ్స్ హాస్టల్ (నెం.1) కు 20 సంవత్సరాలుగా ఇన్చార్జీలతో అధికారుల ఇలాఖాలో నడిపిస్తున్నారు. పర్మినెంట్ వార్డెన్ ఇతర సిబ్బంది లేకపోవటం వలన అనేక సమస్యలు గతం లో వచ్చాయి రాష్ట్రం లో ఒక బూచి గా చూపిస్తూ అక్కడ హాస్టల్ మీద దుష్ప్రచారం చేస్తూ వస్తున్నారు ఎక్కడైనా పనిచేస్తాం గాని అక్కడ చేయలేము అని ప్రత్యక రాజకీయాలకు తెర లేపడం జరిగింది . దీనిమీద గత నెలలో మంగళగిరి కమీషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చెయ్యటం సమస్యలు వివరించడం జరిగింది. ఈ హాస్టల్లో ఇన్చార్జీలు పెట్టడం వలన దానబాబు అనే వార్డెన్ మెన్యుయల్ అటెండెన్స్ పేరుతో అవకతవకలు జరిగాయి. ఈ హాస్టల్ పెద్దది సొంత బిల్డింగ్ స్ట్రెంథ్ 280 మంది ఉండవచ్చు. కానీ అక్కడ 160 అటెండెన్స్ ఉంటుంది నెం.2 హాస్టల్లో 30 మంది ఉన్నారు. గతంలో ఒక క్యాంపుండ్ లోనే నెం.2, నెం.1 హాస్టల్స్ ఉండేవి. నెం.2 హాస్టల్ బయట ఉండటం వలన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. అలా అవుతున్న రెంట్ కడుతూ రాజేంద్రనగర్లో పెట్టడం జరిగింది. నెం.2 హాస్టల్ ను రెండు హాస్టల్స్ సాధ్యమైన మేరకు కలిపి పర్మినెంట్ సొల్యూషన్ చూపితే మంచిదని కోరుతున్నాము. ఈ మద్యకాలంలో ఒక వార్త తెలిసింది. కోరుకొండలో ఉన్న వార్డెన్ గార్కి ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని సూచిస్తున్నట్లుగా తెలిసింది. ఆ వార్డెన్ మీద గతంలో చాలా ఆరోపణలు ఉన్నాయి. కావున నెం.2 భాషా ని నెం.1 ను కలిపి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రెండూ కలిపి నిర్వహించాలని కోరుతున్నాము. గత వారంలో కొన్ని ఆరోపణలు వచ్చాయి నెం.1 హాస్టల్ ప్రక్కన బయట వాళ్ళ వచ్చి గంజాయి త్రాగుతున్నారని వారి మీద బయట వాళ్ళు ఫిర్యాదు చేస్తే 3టౌన్ సిఐ పరిశీలన చేసి చర్యలు తీసుకోవటం జరిగింది. కావున కూటమి ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

# ఎందరో నేటితరం రాజకీయ మీనేతలకు జక్కంపూడి ఆదర్శం


**తాడేపల్లిలో జక్కంపూడి జయంతి వేడుకల్లో వైసీపీ అధినేత వై.ఎస్ జగన్**

**జనయోధుడు జక్కంపూడి నమ్ముకున్నవాళ్లకోసం ఎందాకైనా...- కడదాకా వై.ఎస్ కుటుంబంతోనే ప్రయాణం..**

**ఊరూ వాడా ఘనంగా జక్కంపూడి 72వ జయంతి వేడుకలు : పాల్గొన్న పలువురు ప్రముఖులు**







**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజకీయాలను ఒంటిచేత్తో శాసించిన జనయోధుడు దివంగత జక్కంపూడి రామ్మోహన్‌రావు అని పలువురు ఆయన త్యాగాలను గుర్తుచేశారు. స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి వేడుకలను అటు తాడేపల్లి వైసీపీ ప్రధాన కార్యాలయంతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా బుధవారం ఊరూ వాడా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రామ్మోహన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి,తలశిల రఘురామ్, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తదితరులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలో స్థానిక కంబాల చెరువు వద్ద గల జక్కంపూడి విగ్రహానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ తమలాంటి ఎందరికో రాజకీయపరంగా జక్కంపూడి రామ్మోహన్‌రావు మార్గదర్శకులన్నారు.రాజకీయ వేదికపై ఎందరినో శిష్యులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. డా. గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో జక్కంపూడి రామ్మోహన్‌రావు ఒక సంచలనమన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ తామంతా జక్కంపూడి రామ్మోహన్‌రావు మార్గదర్శకత్వంలో ఒక్కో మెట్టు ఎక్కి నేడు ఈ స్థాయిలో ఉన్నామన్నారు. సమస్యల కోసం ఏ ఒక్కరూ అన్నా అంటూ ఆయన వద్దకు వెళ్తే రాత్రీ పగలూ తేడా లేకుండా రోడ్డెక్కిన ధన్యజీవి జక్కంపూడి రామ్మోహన్‌రావు అన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు రాజమహేంద్రవరం కేంద్రంగా ఆయన ఆలోచనల్లోనే వెలుగులోకి వచ్చాయన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ తాను తొలి నుండీ జక్కంపూడి రామ్మోహన్‌రావు అనుచరుడిగానే రాజకీయాల్లో కొనసాగినట్టు చెప్పుకొచ్చారు. మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్‌రావు జీవనశ్కెలి తమలాంటి ఎందరో యువ నాయకులకు ఆదర్శప్రాయమన్నారు. ఆయన బాటలోనే తాము కూడా పేదల సేవలో కొనసాగుతున్నామన్నారు. ఇక జక్కంపూడి రామ్మోహన్‌రావు తనయుడు, యువజన విభాగం నేత జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ తమ తండ్రి తమకు అశేష అభిమాన గణాన్ని ఆస్థిగా ఇచ్చారన్నారు. నేడు ఆయన భౌతికంగా మనమధ్య లేకపోయినా అభిమానుల రూపంలో తమకు నిత్యం కళ్లముందే ఉంటున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో తాము ముందుకు నడుస్తున్నామని, ఆయన ఆశయాల సాధనకు అనునిత్యం పాటుపడతామన్నారు. ఆయన మరణించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ ప్రజల హృదయాల్లో ఆయన ముద్ర చెరగలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గడ్డు కాలం నడుస్తోందని కూటమి ప్రభుత్వం ఎన్ని కష్టాలు పెట్టినా భరించాలని ఆ తరువాత రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వస్తుందని ప్రజల కష్టాలన్నీ తీరబోతాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అటు రాజమహేంద్రవరంతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు. వృద్ధులకు దుస్తుల పంపిణీ,ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో అన్నదానం వంటి కార్యక్రమాలను జక్కంపూడి అభిమానులు పెద్దఎత్తున చేపట్టారు.

## ప్రత్తిపాడు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నిక

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ – ఎపిజిఈఎ) ప్రత్తిపాడు యూనిట్ కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో బుధవారం జరిగింది. అధ్యక్షుడిగా రౌతులపూడి గ్రామ సర్వేయర్ పైడిమల్ల నాగేశ్వరరావు, సహచర అధ్యక్షుడుగా అన్నవరం ప్రభుత్వ పశువుల ఆస్పత్రి డాక్టర్ ఎన్.రవితేజ, ప్రధాన కార్యదర్శిగా అన్నవరం విద్యా సంక్షేమ కార్యదర్శి కొమ్మ రామచంద్ర గణపతి, కోశాధికారిగా శంఖవరం సచివాలయం 3 విద్యా సంక్షేమ కార్యదర్శి బడే దివాకర్, వ్యవస్థాగత కార్యదర్శిగా ఏలేశ్వరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్.ఎస్.రాజశేఖర్ ఎన్నిక అయ్యారు. వీరు గాక నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల నుండి వివిధ విభాగాల ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులతో సహా కార్యనిర్వాహక కమిటీలోని వివిధ భాధ్యతలకు అనేక మంది ప్రతినిధులు ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లాడి జగన్నాధం, జిల్లా సాధారణ కార్యదర్శి జ్యోతుల రాంబాబు, సంయుక్త కార్యదర్శి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా స్వయం సమృద్ధిలో ఆదిరెడ్డి కృషి స్ఫూర్తిదాయకం

**కుట్టు శిక్షణ శిబిరంలో**

**శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ప్రశంస**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళల స్వయం సమృద్ధిలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృషి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. బుధవారం స్థానిక రెండవ వార్డులోని సచివాలయంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఆగిపోయిన కుట్టు శిక్షణ తరగతులు మళ్ళీ తెదేపా రావడంతో ఇక్కడ ప్రారంభమయ్యాయని, ఆ క్రమంలో ఈ కేంద్రంలో సుమారు 700 మంది మహిళలు కుట్టు శిక్షణ ద్వారా స్వయం సమృద్ధి సాధించారని చెప్పారు.నాడు చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు మహిళలు తమ కాళ్ళపై నిలబడేలా పలు పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా ముందుకు తీసుకు వెళ్లడంతో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలోను ముందున్నారని, తన భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విరివిగా పేదలకు సహాయం అందించడం ఆదర్శనీయమన్నారు. ఇందులో భాగంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ నారాయణపురంలోని సత్తెమ్మతల్లి ఆలయం శ్లాబు నిర్మాణానికి మొత్తం ఖర్చును వెచ్చిస్తానని చెప్పడం అభినందనీయమ న్నారు. కుట్టు శిక్షణలో విజయం సాధించిన మహిళలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,కుడుపూడి సత్తిబాబు సమక్షంలో ఘనంగా సత్కరించారు.

## చాంబర్ ట్రస్టు వితరణ

**వి.టి.హైస్కూలుకు రూ.56 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్ ఫ్యాన్లు బహూకరణ**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇన్నీసుపేట వి.టి.గవర్నమెంటు హైస్కూలు విద్యార్థినీ, విద్యార్థుల సౌలభ్యం కోసం రూ.56 వేల విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్, ఫ్యాన్లు బహూకరించారు. స్కూలు వారి అభ్యర్థన మేరకు ట్రస్టు ఉపాధ్యక్షులు యియ్యపు మురళీ, మద్దుల మురళీకృష్ణ,కోసూరి సుబ్బరాజు,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి దేవత సుధాకర్, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు (లక్కోజి),మండవిల్లి వెంకట్రాజు, (రాజా), సభ్యుడు శిఘాకొల్లి సీతారామాంజనేయులు చేతుల మీదుగా స్కూలు హెడ్మాస్టర్ పి.రాజశేఖర్ పాత్రుడు,పి. నాగేంద్రకుమార్, పి.కనకదుర్గాప్రసాద్,జె.శ్రీనుకు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ సలహాదారు అశోక్ కుమార్ జైన్ హాజరయ్యారని గౌరవ కార్యదర్శి బలేష్ గుప్తా తెలియచేశారు.

## క్వారీ ఏరియాలో జక్కంపూడి

**రామ్మోహనరావు జయంతి వేడుకలు**

**- మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో ఘన నివాళి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 49వ డివిజన్ సుబ్బారావు నగర్ లో దివంగతనేత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి కార్యక్రమం ఎస్సీ సెల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కటింగ్ ను నిర్వహించారు. రామ్ జోగ్ మాట్లాడుతూ జక్కంపూడి క్వారీ ఏరియా అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసి దళితుల పట్ల ఆయనకున్న అనుబంధాన్ని కొనియాడారు, కార్యక్రమంలో వైసిపి వార్డు ప్రెసిడెంట్ ఆశపు సత్యనారాయణ, పితాని వెంకటేశ్వరరావు,వార కృష్ణ, గుడాల శ్యాంసుందర్, త్రిపురాళ్ల పాండవులు,చెక్క సుజాత, గుడాల సింహాచలం, సోమా బత్తుల శ్యాం కుమార్, ఆసపు త్రిమూర్తులు, దడాల బద్రి,వారా చంటి,కాళ్ల రవి, బోడపాటి రాజు,శ్రావణ్,వారా జోజి,లోలుగు నాగరాజు, భరత్, త్రిపురాల నాగేష్, త్రిపురాల చిన్ని,కొవ్వల బాలు, షాన్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
గురువారం 7 ఆగస్టు 2025
www.viswamvoice.com



# ఎర్రజెండాలతో సిపిఐ భారీ ప్రజాప్రదర్శన

## అట్టహాసంగా ప్రారంభమైన సిపిఐ జిల్లా 26వ మహా సభలు

## సభలో తమ వాణిని ఘనంగా వినిపించిన అగ్రనేతలు

## మోదీ, చంద్రబాబు అసమర్ధత పాలనను దుయ్యపట్టిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తూర్పు గోదావరి జిల్లా 26వ మహా సభలు రాజమహేంద్రవరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.దీంతో నగరమంతా సూర్యుడు ఎర్రని దుప్పటి కప్పేశాడా అన్న చందంగా నగరంలోని ప్రధాన కూడళ్ళన్నీ ఎరుపుమయంగా మారాయి. దీనికి తోడు సిపిఐ జెండాలు చేత బూనిన కార్యకర్తలంతా యుద్ధానికి వెళ్ళే వీర సైనికుల్లా దర్శనమిచ్చారు. నగరంలోని అనేక ప్రాంతాలు సిపిఐ జెండాలు, తోరణాలతో నిండి నగరమంతా సామాన్య ప్రజల సంఘటిత శక్తికి నిదర్శనంగా దర్శనమిచ్చింది.ఈ మహా సభల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాక మధు ఆధ్వర్యంలో ప్రజా నాట్యమండలి కళాకారులతో నృత్య ప్రదర్శనలు, జానపద గేయాలతో వేలాది మంది కార్యకర్తలతో స్థానిక చర్చి గేటు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శన అగ్ర భాగాన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి జె. వి. సత్యనారాయణ మూర్తి, జాతీయ కార్య వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర నాథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్సులు కొండ్రపు రాంబాబు, రేఖా భాస్కర్ రావు, కాకినాడ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, కోనసీమ కార్యదర్శి దేవా రాజేంద్ర ప్రసాద్, ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్, సిపిఐ నగర కార్యదర్శి వి. కొండల రావు, సహాయ కార్యదర్శి సప్పా






రమణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి. లావణ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్సులు చింతలపూడి సునీల్, పి.త్రిమూర్తులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పంతం నాగేశ్వర రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రమణ, పేపర్ మిల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి. ఏ. రామారావు, జెట్ల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్లా రామారావు, ప్రజా నాట్య మండలి కళాకారులు, డప్పుల బృందం తో ప్రదర్శన మారు మ్రోగింది. ఈ ప్రదర్శన సుబ్రహ్మణ్యం మైదానం లోని చిట్టూరి ప్రభాకర్ చౌదరి వేదిక కు చేరుకుంది.వేలాది మంది కార్మికులు, కష్ట జీవులు ఎర్రదుస్తులు, జెండాలు, ప్లేకార్డులు చేతబూని కామ్రేడ్లు ముందుకు వస్తుండగా రోడ్లన్నీ ఎర్ర జెండాలతో మెరిసాయి. 26వ జిల్లా మహా సభ సందర్భంగా మహిళలు 26జెండాలు పట్టుకుని ప్రదర్శన లో అగ్ర భాగాన నిలిచారు. ఈ ప్రదర్శన లో ఇద్దరు చిన్నారులు సైతం ఎర్ర జెండాలు పట్టుకుని కదులుతూండడం చూపరులను ఆకట్టుకుంది.

# కరెంట్ జోలికి వస్తే ప్రజలు బాబుకు షాక్ ఇస్తారు

### భారత దేశ ఆత్మ గౌరవాన్ని ట్రంపు కు తాకట్టు పెట్టిన మోదీ

### జగన్ బాటలో చంద్రబాబు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దేశంపై సుంకాలు అదనపు పన్నులు వ్యాపార లావాదేవీలు నిలిపివేస్తామని ట్రంప్ బెదిరింపులకు మోడీ తలవంచకూడదని దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని భారత దేశ ఆత్మ గౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టవద్దని ఆయన అన్నారు.ట్రంపు వ్యాఖ్యలను పార్లమెంట్లో ఖండించకుండా దేశ ప్రజలను నవ్వులు పాలు చేశారని విమర్శించారు మోడీ ఘోరంగా విఫలమయ్యారని ఆయన అన్నారు మోడీ దేశ సంపదను బడ కార్పొరేట్ వ్యక్తులకు దోచుకు పెడుతున్నారని 2014 వరకు రూ 56 లక్షల కోట్ల అప్పు ఉంటుండగా మోదీ హాయంలో 200 లక్షల కోట్లకు చేరుకున్నాయని విమర్శించారు. సిపిఐ తూర్పు గోదావరి జిల్లా 26 వ మహాసభలు సందర్భంగా బుధవారం సాయంత్రం ప్రజా ప్రదర్శన స్థానిక చిట్టూరి ప్రభాకర్ చౌదరి వేదిక సుబ్రమణ్య మైదానం లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షత న బహిరంగ సభ జరిగింది . ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి మూడేళ్ళకు ఒకసారి పార్టీ రాష్ట్ర జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, ఆయన అన్నారు మోడీ, చంద్రబాబు ల అసమర్ధ పాలనను ఎండగట్టారు. అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కూడా మనం మహాసభలు జరుపుకుంటున్నా మని ఆగస్టు 20 తేదీనాటికి 26 జిల్లాలో మహాసభలు పూర్తి చేసుకుని ఆగస్టు 23,24,25 తేదీల్లో ఒంగోలు నగరంలో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఘనంగా జరుపుకోబోతున్నామన్నారు. ఒక్క మన ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా మన పార్టీ ఉన్న అన్ని రాష్ట్రాలలో కూడా మహాసభలు జరుగుతున్నాయని, సెప్టెంబర్ 22 నుంచి 25 తేదీల్లో చండీగఢ్ లో సిపిఐ జాతీయ మహాసభలు జరుపుకోబోతున్నామన్నారు. మన పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శత వార్షికోత్సవాలు జరుపుకోబోతున్నామని, డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం నగరంలో లక్షలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించబోతున్నామని,. అలాగే పార్టీ ఆధ్వర్యంలోడిసెంబర్ 24,25 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని, . ప్రపంచ దేశాల్లోని ప్రముఖులంతా కూడా ఈ సమావేశానికి రానున్నారని చెప్పారు. 100 సంవత్సరాల వార్షికోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. పార్టీకి వంద సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ అధికారంలోకి రాలేదని కొంతమంది అడిగితే ప్రజల తరఫున నిలబడే పార్టీ సీపీఐ అని గర్వంగా తెలియజేస్తున్నాను. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఉండే పార్టీ సిపిఐ పార్టీ అని తెలియజేశారు. బ్రిటిష్ వారి అరాచక విధానాలపై కాంగ్రెస్ పార్టీతో పాటు, సిపిఐ పార్టీ కూడా పోరాడిందనీ, అనేకమంది తమ పార్టీ నాయకులు ఆ రోజుల్లో జైలు పాలయ్యారు, ఆస్తులు పోగొట్టుకున్నారన్నారు. అలాగే సర్దార్ భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్లు కూడా బ్రిటిష్ వారికి ఎదుర్కెడ్డి వారి అరాచక విధానాలకి వ్యతిరేకంగా పోరాడారన్నారు కొట్లాదిమంది కష్టజీవుల కోసం పోరాడుతున్న పార్టీ తమ పార్టీ అని, విద్యార్థులు యువత మహిళ సమస్యలపై ప్రజాసంఘాలు పోరాడుతున్నాయనీ, కార్మికుల పక్షాన ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ దేశంలో ఉన్న లౌకిక రాజ్యాన్ని రక్షించడం కోసం తాము మహాసభల్లో చర్చించబోతున్నామన్నారు.






మోడీ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశం అధోగతి పాలైందని, ఇండియాకు పాకిస్తాన్కు యుద్ధం జరగాలని ప్రభుత్వం నిర్ణయిస్తే అన్ని పార్టీలు బలిపర్చాయనీ అయితే మూడు దినాలు యుద్ధం చేసి ఎవరికీ తెలియకుండా ఆ యుద్ధాన్ని మోడీ ఆపేసాడన్నారు. కనీసం దీపావళి జరిగినన్నీ రోజులు కూడా ఆ యుద్ధం జరగలేదనీ, ఈ దేశంలో ఎవరిని సంప్రదించకుండా మోడీ యుద్ధాన్ని ఆపేసాడన్నారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధం తానే ఆపేశానని ట్రంప్ చెబుతుంటే మోడీ చేతకాని వాడిలా మౌనం గా ఉన్నాడన్నారు ఒకప్పుడు ఇందిరా గాంధీ అమెరికాకి బయపడలేదు. పాకిస్తాన్తో యుద్ధం చేసింది. ఆనాడు అటల్ బిహారీ వాజ్పేయి లాంటివాడే ఇందిరా గాంధీ ధైర్యాన్ని మెచ్చుకుని ఆమెను అపర కాళికగా అభివర్ణించాడు. 26 సార్లు డోనాల్డ్ ట్రంప్ మన దేశాన్ని విమర్శిస్తుంటే ఈరోజున ఆయన ఆ పేరుని మన మోడీ ఎత్తలేకపోతున్నాడన్నారు. ప్రపంచంలో 146 కోట్ల జనాభా కలిగిన భారతదేశాన్ని ట్రంప్ బెదిరిస్తున్నాడు. మనం ఎవరితో వ్యాపారం చేయాలో ట్రంప్ చెబుతాడట,ఒక బలహీనమైన ప్రధాని అమెరికాకు భయపడే ప్రధాని దేశాన్ని ఎలా నడపగలడని ఆయన ప్రశ్నించారు.

మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనం ఏ రంగంలో ముందుకు వెళ్లామో మోడీ బహిరంగంగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

మోడీ రాకముందు 56 లక్షల కోట్ల అప్పు చేసాం. ఈ 11 ఏళ్ల కాలంలో 195 లక్షల కోట్ల అప్పు పెరిగింది, ఈ దేశానికి అప్పులు పెరిగాయి. ఈ దేశంలో మోడీ వచ్చిన తర్వాత అప్పులు పెరిగాయని, దీనికి బిజెపి వాళ్ళు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ గణంకాల ప్రకారం 56 శాతం రైతులు అప్పుల్లో ఉన్నారు. దీనికి మోడీ సమాధానం చెప్పాలి. ఎన్నికల్లో ధరలు తగ్గిస్తామని, ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, కానీ ఖాళీలను కూడా భర్తీ చేయడం లేదు. ప్రతి పరిశ్రమను అమ్మేస్తున్నారు. 11 సంవత్సరాలలో ఒక్క సమస్య అయినా మోడీ పరిష్కారం చేశాడా అని ఆయన ప్రశ్నించారు. కనీసం కోటి రూపాయల అవినీతి సొమ్మును కూడా వెనక్కి తీసుకు రాలేదని ఆయన విమర్శించారు. ఒక్క విజయ మాల్యా తప్ప మిగతా వారంతా గుజరాత్ వాళ్లేనని, వీళ్లంతా కూడా బడా బాబులే, వీళ్ళందరికీ వేలాది కోట్ల రూపాయలు మాఫీ చేసి మోడీ కార్పొరేట్ వారి కొమ్ము కాస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులకు కాని, వ్యవసాయ కూలీలకు కాని, చేతి వృత్తులు చేసేవారికి కానీ ఎవ్వరికీ కూడా ఆ డబ్బు ఉపయోగ పడలేదంటే దానికి మోడీ సిగ్గుతో తలదించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ప్రభుత్వ ధనాన్ని దోచుకుని విదేశాలకు వెళ్ళిపోతున్న వారిని మోడీ ప్రభుత్వం ఏమి చేయలేకపోయిందన్నారు., బాబా అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యం వల్లనే మనం ఈనాడు అందరం కలిసికట్టుగా ఉంటున్నాం కానీ బిజెపి వాళ్లు భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారన్నారు. దేశం పురోభివృద్ధిని సాదించాలంటే మనమంతా ఉమ్మడి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రాల విషయానికొస్తే చంద్రబాబు నాయుడు ఎప్పుడూ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అంటున్నారని 14 మాసాలు గడిచిన డబుల్ ఇంజిన్ ఏం చేసిందో చంద్రబాబు నాయుడు చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. 14 నెలల్లో లక్షా 75 వేల కోట్ల రూపాయలు అప్పు చేసాడు, జగన్ ని మించిపోయాడు టోటల్గా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు. అమరావతికి లక్ష ఎకరాలు కావాలంటున్నాడు ఎందుకంటే సమాధానం చెప్పడు, ఎయిర్పోర్ట్ కడతానంటాడు. రైల్వే స్టేషన్ ను 15 వందల ఎకరాల్లో కడతానంటాడు, చంద్రబాబు నాయుడుకి భూమి పిచ్చి పట్టిందని ఆయన విమర్శించారు ఇక పోలవరం డ్యామ్ ఎత్తు 46.7 మీటర్ల ఎత్తులో నిర్మిస్తేనే అది అందరికీ ఉపయోగపడుతుందని అయితే దాన్ని ఎత్తును తగ్గించాలని మోడీ చెప్పడంతో మన చంద్రబాబు నాయుడు దానికి సరే నంటూ ఎత్తు తగ్గించాలని ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దేశంలో మోడీ వచ్చిన తర్వాత గిరిజనులు దళితులు మైనార్టీ వర్గాల పై దాడులు పెరిగాయని ఆయన విమర్శించారు చట్టాన్ని చేతుల్లో తీసుకుని వెనకబడిన వర్గాలపై దాడులు చేస్తున్నారని ప్రజలు వీటిపై తిరగబడాలని పాలకులను ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకమైన గిరిజనులు కాల్చివేస్తున్నారని దేశంలో ఉన్న సహజ వనరుల సంపదను దోచుకోవడానికి ఆపరేషన్ కగార్ ప్రవేశపెట్టారని ఆమె అన్నారు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వీటిపై కార్మికులకు ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని అదేవిధంగా కష్టజీవుల ఉద్యమాలకు అండదండలు అందిస్తున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ మహాసభలు జయప్రదం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లు కోండ్రపు రాంబాబు ,రేఖ భాస్కరరావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సీపీఐ నగర కార్యదర్శి వీ కొండలరావు,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బి వీ వీ కొండలరావు, ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్, జట్లు సంఘం కార్యదర్శి సప్పరమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి లావణ్య, కే జ్యోతి రాజు, చింతలపూడి సునీల్, పి త్రిమూర్తులు, కే శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ నాయకులు రెడ్డి రమణ,అల్లం వెంకటేశ్వరావు,డి దుర్గమ్మ ప్రజనాట్యమండలి ఉమ్మడి జిల్లా నాయకులు శ్యామ్, నౌరుజి, ఉమా, ప్రేమానందం,నాగబాబు ఆధ్వర్యంలో కళా రూపాలు ప్రదర్శించారు.

## విద్యార్థులకు పంటలు పెంచుట కార్యక్రమం.

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్.** కరప మండలం నడకుదురు గ్రామం మండల ప్రజా పరిషత్ మోడల్ పాఠశాల, నడాకుదురు నెంబరు1 కరప మండలం నందు విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా స్థానికంగా గల పంట పొలంకు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయుడు వాకాడ వెంకటరమణ తీసుకుని వెళ్లి విద్యార్థులచే వరి నాట్లు, నాటూట పంటలు పెంచుట గురించి అవగాహన కల్పించారు, విద్యార్థులు ఏరువాక సాగు గురించి తెలుసుకున్నారు. స్థానికంగా గల రైతులతో విద్యార్థులు ముచ్చటించారు. పంట ఎదుగుదల,కలుపు తీయడం, ఎరువులు వేయడం, మందుల పిచికారి, గురించి తెలుసుకున్నారు.పంటను చేతికి వచ్చేవరకు అన్నదాత 180 రోజులు పాటు ఎంతో శ్రమ పడతారని తెలుసుకున్నారు.మొదలగు విషయాలు అన్ని రైతులను అడిగి తెలుసుకుని విద్యార్థులు,పంటలు సాగు గూర్చి పూర్తి అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వాకాడ వెంకటరమణ మాట్లాడుతూ తమ పిల్లలకు తరగతి గదులు పాఠశాలల్లోనే చదువు కాకుండా పరిశీలించడం, స్వయ అనుభవం ద్వారా వారికి గుర్తుకుంటుందని మంచి అవగాహపొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కె. మేరీ రత్నకుమారి, ఉపాధ్యాయులు బుంగ రాంబాబు, కె విజయలక్ష్మి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## రామచంద్రపురం సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా మండ వెంకటేశ్వరరావు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా తనను నియమించడం పట్ల రాజానగరం శాసన బత్తుల బలరామకృష్ణకు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి, బిజెపి ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరికి మరియు ఎన్డీఏ కూటమి నాయకులకు మండ వెంకటేశ్వరరావు ( బుజ్జి) కృతజ్ఞతలు తెలియాజేశారు.

## గ్రామీణ వైద్యులు రాజేష్, పార్వతి దంపతులకు ఘన సన్మానం

### రాజేష్, పార్వతి దంపతుల వైద్య సేవలను గుర్తించిన జేజిఆర్ హాస్పిటల్ యాజమాన్యం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నవరం గ్రామీణ వైద్యులు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార సహాయ కార్యదర్శి రాజాన రాజేష్, పార్వతి దంపతులను జేజిఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కాకినాడ జిల్లా పిఠాపురంలోని జేజిఆర్ హాస్పిటల్లో ఆంధ్రప్రదేశ్ బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రామీణ వైద్యులకు పిఠాపురం జేజిఆర్ హాస్పిటల్ డాక్టర్స్ జోగా వీరబాలాజీ (ఎం.డి, జనరల్ మెడిసిన్, గోల్డ్ మెడలిస్ట్), జోగా శ్రీలత (ఎం.బి.బి.ఎస్, డి.జి.ఓ) సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్, పార్వతి దంపతులను జేజిఆర్ హాస్పటల్ డాక్టర్ జోగా వీరబాలాజీ, డాక్టర్ జోగా శ్రీలత, రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని సత్యనారాయణ (కోటిబాబు) ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు మాట్లాడుతూ... రాజాన రాజేష్, పార్వతి దంపతులు గ్రామీణ వైద్యులుగా మండపం, పారుపాక, అన్నవరం గ్రామాల్లో వైద్య సేవలను అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఏ సమయం లోనైనా ఫోన్ చేస్తే ఇంటికి వెళ్లి తన వంతు వైద్య సేవలను అందిస్తూ ఉన్నారని, కరోనా సమయంలో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా కూరగాయలు, భోజనాలు, మజ్జిగ, మంచినీరు వంటి పంపిణీ చేసారు అన్నారు. ఈ వైద్య దంపతుల సేవలు అందరికీ స్ఫూర్తి నిచ్చేలా, వారు కూడా ప్రజా సేవలో ముందుకు రావాలని ప్రోత్సాహిస్తూ గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్, పార్వతి దంపతులకు మరింత ప్రోత్సాహం ఇచ్చేలా ఈ ఘన సన్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని సత్యనారాయణ (కోటిబాబు), రాష్ట్ర కోశాధికారి యండపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాడి ఈశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రపు వినోద్ కుమార్, గ్రంధి వెంకటరమణ, దాసు, సతీష్, డాక్టర్ వైయస్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సుమారు 200 మంది బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ



**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్.** రమణయ్యపేట అడబాల ట్రస్టు కార్యాలయంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తన పుట్టినరోజు ను పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జన్మదినోత్సవాన్ని ఆడంబరంగా జరుపుకునే స్థోమత ఉన్నా కూడా పేద కుటుంబాలకు చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవాలనే తలంపుతో తన పుట్టినరోజును జరుపుకుంటున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సేవా తత్పరత అభినందనీయమన్నారు. వారి పూర్వికులు నుండి కుటుంబమంతా సేవా తత్పరతతో కొనసాగడం అభినందనీయమన్నారు .ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ లు డాక్టర్ అడ్డాల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ- జానకిరామ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్ , బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నడిపిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్

**సిద్దిపేట :** సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్సిద్దిపేట పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది వాహనదారులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ కౌన్సెలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓవర్ స్పీడ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో వీడియో ద్వారా మందుబాబులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద,




మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు మరియు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 35 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాపం.. రజిత...




**హైదరాబాద్ :** అతి మంచితనం ఎంతటి కీడు చేస్తుందో వివరించే సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. రోగి మీద జాలిపడిన ఓ సైకాలజిస్ట్.. అతడితో పరిచయం పెంచుకుంది. స్నేహం చేసింది. చివరకు అతడిని ప్రేమించింది. తల్లిదండ్రులకు తన ప్రేమ విషయం చెప్పింది. కానీ వారు అతడిని చేసుకునేందుకు అనుమతించలేదు. కష్టపడి తల్లిదండ్రులను ఒప్పించింది. చివరకు పెద్దల అంగీకారంతో ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వివాహం తర్వాత తన ప్రేమతో అతడిని మార్చుకోవచ్చని అనుకుంది. కానీ ఇదేమైనా సినిమానా.. కాదు కదా. పెళ్లైన కొన్నాళ్లకే ఆమెకు వాస్తవం తెలిసింది. అతడిని మార్చుకోవడం సంగతి పక్కకు పెడితే.. వేధింపులు భరించలేక సదరు సైకాలజిస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఈవిషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మానసిక రోగి జీవితాన్ని బాగు చేసి.. తనను భద్రంగా చూసుకునే జీవిత భాగస్వామిగా మార్చుకోవాలని భావించి.. ప్రేమించి.. అతడిని పెళ్లి చేసుకున్న ఓ సైకాలజిస్ట్.. చివరకు అతడి వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సనత్‌నగర్ జెక్ కాలనీలో నివాసముండే ఎస్ఐ నర్సింహగౌడ్ కుమార్తె రజిత(33) సైకాలజీ చేసింది. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఆమెకు బంజారాహిల్స్‌లోని ఓ మానసిక ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న.. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన ఆగు రోహిత్(33) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది.ఈక్రమంలో రోహిత్ తనను తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నని రజితతో పరిచయం చేసుకున్నాడు. అది కాస్త స్నేహం.. ఆపై ప్రేమగా మారింది. ఈ క్రమంలో రోహిత్ ప్రవర్తన చూసిన రజిత..అతడు తనను నిజంగానే ప్రేమిస్తున్నాడని భ్రమ పడింది. ఆమె కూడా అతడిని ప్రేమించసాగింది. పైగా మానసిక పరిస్థితి సరిగా లేని రోహిత్‌ను తన ప్రేమతో మార్చుకోవాలని భావించింది. అతడిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న రజిత తన ప్రేమ గురించి తల్లిదండ్రులకు తెలిపిందిఅయితే రోహిత్ గురించి తెలుసుకున్న రజిత తల్లిదండ్రులు.. వారి పెళ్లికి అంగీకరించలేదు. కానీ రజిత పట్టుబట్టి తన తల్లిదండ్రులను ఒప్పించి.. రోహిత్‌ను వివాహం చేసుకుంది. ప్రేమించిన వాడినే భర్తగా పొందడంతో ఇక తన జీవితం సంతోషంగా సాగిపోతుందని రజిత కలలు కనసాగింది. కానీ ఆమె ఆశలు, కలలు అన్నీ చెదిరిపోయాయి. పెళ్లైన కొన్నాళ్లకే రోహిత్ తన అసలు రంగు బయటపెట్టాడు.ప్రారంభంలో తనను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పరిచయం చేసుకున్న రోహిత్.. వివాహం తర్వాత మాత్రం జల్సాలు చేస్తూ.. పని చేయకుండా గడిపేవాడు. తన ఖర్చుల కోసం రజిత జీతం డబ్బులు లాక్కునేవాడు. ఆమె నగరంలోని ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్లో చైల్డ్ సైకాలజిస్ట్‌గా పనిచేసేవారు. చెడు అలవాట్లు మానుకోవాల్సిందిగా రజిత అనేక సార్లు చెప్పినా.. రోహిత్‌లో మార్పు రాలేదు.దీనికి తోడు రోహిత్ తల్లిదండ్రులు, అతడి సోదరుడు కలిసి రజితను వేధించేవారు. డబ్బులు ఇవ్వకపోతే ఆమెని కొట్టేవారు. రోహిత్ వేధింపులు భరించలేక.. జులై 16న రజిత నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. కానీ అదృష్టవశాత్తు ఆమెని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ప్రమాదం తప్పింది. కానీ రజిత ఆలోచన మాత్రం మారలేదు. జులై నెలలోనే మరోసారి ఆత్మహత్యాయత్నం చేసింది. జులై 28న బాత్రూమ్ కిటికీ నుంచి కిందకు దూకింది. క్రమంలో రజిత తలకు తీవ్ర గాయాలు కావడంతో.. వెంటనే చికిత్స నిమిత్తం ఆమెని అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రజితను పరీక్షించిన వైద్యులు.. ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మానసిక రోగిని మార్చాలనుకుని ప్రేమ వివాహం చేసుకున్న రజిత.. చివరికు ప్రేమించిన వాడి వేధింపులు భరించలేక.. ఆత్మహత్య చేసుకోవడం ప్రతి ఒక్కరిని కన్నీరు పెట్టిస్తుంది

# 80 ఫేక్ సరోగసిలు.. నమ్రత కథ చాలా ఉంది

**హైదరాబాద్ :** సంతాన సాఫల్యం ముసుగులో అడ్డగోలు సంపాదనకు తెగించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కథ క్లయిమాక్స్‌కు చేరినట్టే ఉంది. గత వారంలో అరెస్టయిన డాక్టర్ నమ్రత కస్టడీ ముగియడంతో కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే? నాలుగురోజుల కస్టడీలో సృష్టి గ్యాంగ్‌నుంచి కీలక సమాచారాన్ని రాబట్టారు పోలీసులు..డాక్టర్ నమ్రత, విశాఖ సృష్టి కేంద్రం మేనేజర్ కళ్యాణి, ఏజెంట్‌గా వ్యవహరించిన మరో నిందితురాలు సంతోషి ముగ్గురినీ నార్త్‌జోన్ కార్యాలయంలో ఒకేచోట ఉంచి ప్రశ్నించారు. మొదట్లో అంత ఈజీగా నోరు మెదపలేదు. కీలక నిందితురాలు డాక్టర్ నమ్రతకు గతంలో జైలుకు వెళ్లి వచ్చిన అనుభవం ఉంది గనుక.. పోలీసుల దగ్గర తెలివితేటలు ప్రదర్శించినట్టు తెలుస్తోంది. కానీ.. పోలీసులు తాము సేకరించిన ఆధారాల్ని చూపించి, తమదైన స్టయిల్‌లో ఇంటరాగేట్ చేయడంతో చేసిందంతా కక్కేశారు నిందితులు.. దాదాపు 80 ఫేక్ సరోగసీ కేసులు చేసినట్టు.. ఒక్కొక్కరి దగ్గర 20 నుంచి 30 లక్షలు దండుకున్నట్టు ఒప్పుకున్నారు డాక్టర్ నమ్రత. ఈ దందాలో తమకు సహకరించిన అనస్థీషియా




డాక్టర్ సదానందమ్‌కు భారీ నజరానా ఇచ్చినట్టు, సబ్ ఏజెంట్లకు కమిషన్ ఇచ్చినట్టు కూడా కస్టడీలో అంగీకరించారామె. అసోమ్, బిహార్, ముంబై, రాజస్థాన్ నుంచి పసికందుల్ని కొనుగోలు చేసి చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డారట. ఇంతా చేసి.. విశాఖలో నమోదైన కేసులో హైదరాబాద్‌లో ఏంటి హడావిడి అంటూ కొత్త వాదన తీసుకొచ్చారు డాక్టర్ నమ్రత.సంతానలేమితో బాధపడుతూ ఎఆఈ కోసం వచ్చినవారిని మాయమాటలతో సరోగసీకి ఒప్పించి లక్షల్లో డబ్బు దండుకోవడం సృష్టి మేజిక్‌లో ఫస్ట్ స్టెప్. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి, ఏజెంట్ల సహకారంతో పేద మహిళల్ని ఉచ్చులోకి దింపడం సెకండ్ స్టెప్. విశాఖ, విజయవాడకు తరలించి వారికి పుట్టిన చిన్నారులను సరోగసీ పేరుతో వేరే దంపతులకు కట్టబెట్టడం.. ఇది మూడో స్టెప్. మీరిచ్చిన బిడ్డ తమ బిడ్డ కాదని ఎవరైనా ఎదురు తిరిగితే బెదిరించి భయపెట్టడం ఏజెంట్ కళ్యాణి డ్యూటీ అట.అటు.. సృష్టి మాయతో దగాపడ్డ మిగతా దంపతులు కూడా క్యూ కడుతున్నారు. ట్రీట్‌మెంట్ హిస్టరీ, రిపోర్టులు, నగదు బదిలీ వివరాలతో కంప్లయింట్స్ ఇస్తున్నారు. సాక్షుల సంఖ్య పెరగడంతో, కొత్తగా లభించిన ఆధారాల ద్వారా దర్యాప్తు మరింత లోతుగా జరిగి సృష్టి డొంక ఇంకా కదిలే అవకాశముంది. ఇప్పటిదాకా సృష్టి కేసుకు సంబంధించి 12 మంది అరెస్టయ్యారు. 6 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సూత్రధారి, ప్రధాన పాత్రధారి డా. నమ్రత చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. కస్టడీలో ఉన్న మిగతా నిందితులు కళ్యాణి, ధనశ్రీ సంతోషి విచారణ ముగుస్తుంది. మొత్తానికి అమూల్యమైన మాతృత్వంతో చెలగాటం ఆడిన సృష్టికర్తలకు సినిమా కనిపిస్తోందిప్పుడు.–

# బ్రహ్మంగారి మాటలు నిజమవుతున్నాయా...

**ఖమ్మం :** బ్రహ్మంగారి కాలజ్ఞానం అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారుండరు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి.. ఎప్పుడు పుట్టారన్న దానికి స్పష్టమైన ఆధారాలు లేవు కానీ, 8 ఏళ్లు వచ్చేసరికి వీర బ్రహ్మేంద్రస్వామికి అపారమైన జ్ఞానం సంపాదించుకున్నారు. ఆధ్యాత్మికత చింతన కలిగిన ఆయన.. జ్ఞానసముపార్జన కోసం దేశ సంచారం చేశారు. ఇక ఆ తర్వాత భవిష్యత్‌లో ఏం జరగబోతుందో తాళపత్ర గ్రంథాల్లో రచించారు. ఆయన చెప్పిన వాటిల్లో చాలా వరకు నిజమవుతున్నాయి. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ వింత వెలుగులోకి వచ్చింది.ఇదో వింత.. స్థానికులు ఆశ్చర్యంగా చూస్తున్నారు.. దీంతో బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమవుతుందా..అనే చర్చ జరుగుతోంది. ప్రపంచ వినాశనం నిజమేనా.. కలిపురుషుడు జన్మించడం సాధ్యమా.. నాటినుండి ఒక్కొక్కటి నిజమవుతూ వస్తుంది.



కొన్ని సంఘటనలు వింత గా, ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.. చింతమొక్క తనంతట తాను తిరుగుతూ సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది.. అసలు ఏమి జరుగుతుందా అని స్థానికులు చింత మొక్క వద్దకు వచ్చి వింతగా చూస్తున్నారు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ సీతారాంపురం నాఅ కాలనిలో జొన్నలగడ్డ వెంకటమ్మ అనే గృహిణి ఉదయం లేచి వాకిలి ఊడుస్తూ.. ఓ చింతమొక్క కదలడం గమనించింది. మొక్క ప్రక్కన ఏమైనా క్రిమి కీటకాలు విష సర్పాలు ఉన్నాయా అని భర్త మస్తాన్ ను పిలిచింది. భార్యాభర్తలు ఇరువురు ఆ చుట్టూ ప్రక్కల చూసి శుభ్రం చేసి చూశారు. చాలా సేపు ఏమి జరిగిందా అని గమనించారు.. కీటకాలు కనిపించకపోగా చింత మొక్క తనంతట తాను తిరుగుతూ.. విస్తుపోయే విధంగా కనిపించింది. ఈ విషయం ఈ నోటా.. ఆ నోటా ఊరంతా పాకింది. దీంతో గ్రామస్తులందరూ తిరుగుతున్న చింత మొక్కను చూడటానికి ఎగబడ్డారు. భారీగా తరలివచ్చిన ఇరుగుపొరుగు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎలాంటి వింత అని.. బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైందని స్థానికులు అంటున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, తదితరులు జ్యోతుల మణిమ్మ ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి ఆశీస్సులు తీసుకున్నారు. కోడలు జ్యోతుల లక్ష్మీదేవి, మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గానికి అన్నపూర్ణేశ్వరిగా పేరు సంపాదించుకుని ఇంటికి ఎవరు వచ్చినా భోజనం చేసి వెళ్ళండి అంటూ పలకరించే మా అందరి అమ్మ జ్యోతుల మణిమ్మ పుట్టినరోజు సందర్భంగా మా అందరికీ పండగ దినంగా ఉందని ఆమె ఆధ్వర్యంలో ఇర్రిపాకను ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించి నిత్యం శివకేశ్వర పూజించుకునే వీరి కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిండు నూరేళ్లు హాయ్ ఆరోగ్యాలతో మరెన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, వెలిశెట్టి బుజ్జి, వేములకొండ జోగారావు, పీలా మహేష్, నండ్ల చిరంజీవి, నేదురి గణేష్, పలివెల యేసు రాజు, వైభోగల శ్రీను, వాకా గోవింద్ రెడ్డి, ముక్క పాలు బాబు, కొఠారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్:** కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు. సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్ రెవిన్యూ, అశ్విని తానాజీ వాకాడే స్థానిక సంస్థలు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది

**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరానికి పసుపు నీలిరంగు బట్టలను అజయ్ 20 నుంచి 30 అమర్చుకోవాలి దీనివలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును లేదా పత్తి పంటలో ఎకరంనకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలిపత్తి పంటలో పచ్చ దోమ రెక్కలతో పిల్ల దోమ రెక్కలు లేకుండా ఆకుపచ్చ రంగులో ఉంటాయి పెద్ద దోమ ముందు రెక్కలు నల్లటి మచ్చగా ఉంటుంది పెద్ద దోమలు అడ్డంగా నడుస్తూ ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పిలుస్తూ ఉంటున్నాయి ఇవి ఆశించిన మొక్కల ఆకులు చివర పసుపు పచ్చగా మారి క్రమేపి ఎర్రగబడి చివరకు ఆకులు ముడుచుకుపోతాయని చెప్పడం జరిగింది పచ్చ దోమ ఎక్కువైతే పైరులు పెరుగుదల క్షీణించి మొక్కలు రాక దిగుబడి తగ్గుతుంది దీని నివారణకి ఆస్పెట్ 1.5 గ్రాములు లేదా ఇమిడా క్లోత్రేడ్ 0.3 గ్రాములు లేదా టయామితాక్సిన్ 0.3 గ్రాములు లేదా ఫ్లోనికామైడ్ 0.3 గ్రాములు లేదా పెన్యంతురాన్ 1.25 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

## రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తున్నారా లేక ప్రభుత్వం తరపున ఇస్తున్నారా?

**రంగారెడ్డి :** దమ్ము ధైర్యం ఉంటే ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలు చేయాలని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ ఉల్లంఘించిన విషయంలో మంత్రి శ్రీధర్ బాబుపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్ అయ్యారు. కేవలం స్థానిక సంస్థలు వస్తున్నాయని వాళ్లిచ్చే 1700 రేషన్ కార్డులకు ఇంత డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజాపాలన అంటే పోలీసులను పెట్టుకొని కార్యక్రమాలు చేయడమా అని ప్రశ్నించారు.

# సెప్టెంబరు 1 నుంచి రిజిస్టర్డ్ పోస్ట్‌కు గుడ్‌బై

భారత తపాలా శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. టీచర్లు, లాయర్లు, ఉద్యోగులు, ఉద్యోగార్థులు, విద్యార్థులు, గ్రామీణ ప్రజలతో 50 ఏళ్లకుపైగా అనుబంధం కలిగిన రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసులపై కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సెప్టెంబరు 1 నుంచి ఆ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును ఇకపై స్పీడ్ పోస్టులో విలీనం చేస్తున్నట్లు పేర్కొంది. దీంతో అత్యంత చౌకగా, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన ఈ సర్వీసులు మనకు గుడ్?బై చెప్పబోతున్నాయి. ఇకపై రిజిస్టర్డ్ పోస్ట్ తరహా ఫీచర్లు కలిగిన సర్వీసును ఇంకో పేరుతో స్పీడ్ పోస్టు అందించనుంది. అయితే, ఈ మార్పుతో ఎవరిపై ఎక్కువ ప్రభావం పడుతుంది? ఎవరికి ప్రయోజనకరంగా ఉంటుంది? అనేది తెలుసుకుందాం.




**ఆ సర్వీసులకు డిమాండ్ ఎందుకు తగ్గింది?**
వాస్తవానికి గత కొన్నేళ్లలో రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసుల వినియోగం బాగా తగ్గిపోయింది. చాలా తక్కువ మందే దాన్ని వినియోగిస్తున్నారు. చివరకు ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఇప్పుడు డిజిటల్ మాధ్యమాల ద్వారానే సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి. వీటివల్ల కార్యాలయాల మధ్య అత్యంత వేగంగా సమాచార బదిలీ జరుగుతోంది. పైగా ఖర్చు కూడా చాలా తక్కువ. దీంతో వాటికి రిజిస్టర్డ్ పోస్టుల అవసరం లేకుండాపోయింది. ప్రజలు సైతం వాట్సాప్, జీమెయిల్‌ల ద్వారా పరస్పరం కమ్యూనికేట్ చేసుకుంటున్నారు. అత్యవసరమైనప్పుడు ఆన్‌లైన్ కొరియర్ సర్వీసులను కొందరు వినియోగిస్తున్నారు. ఈ కారణాలతో రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసుకు డిమాండ్ తగ్గిపోయింది. 2011- 2012 ఆర్థిక సంవత్సరంలో భారత తపాలా శాఖ అత్యధికంగా 24.4 కోట్ల రిజిస్టర్డ్ పోస్టులను పంపిణీ చేసింది. 2019-2020 నాటికి ఈ లెక్క ఏకంగా 25 శాతం మేర తగ్గిపోయి, 18.4 కోట్ల రిజిస్టర్డ్ పోస్టులకు చేరింది.

**'రిజిస్టర్డ్ పోస్ట్' సర్వీసును ఎందుకు ఆపేస్తున్నారు?**
వేగవంతమైన తపాలా సర్వీసుల కోసం స్పీడ్ పోస్ట్ పేరుతో ప్రత్యేక విభాగాన్ని భారత తపాలా శాఖ నిర్వహిస్తోంది. పోస్ట్‌ను డెలివరీ చేసినట్టుగా ధ్రువీకరణ, పోస్ట్ ట్రాకింగ్, అడ్రస్ ప్రకారం కచ్చితత్వంతో పోస్ట్ డెలివరీ అనేవి రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసులోని ప్రధాన ఫీచర్లు. వీటిని కలిగిన తపాలా సర్వీసును ప్రస్తుతం స్పీడ్ పోస్ట్ కూడా అందిస్తోంది. ఇలాంటప్పుడు రిజిస్టర్డ్ పోస్ట్‌ను ఇంకా కొనసాగించడం అనవసరం అని తపాలా శాఖ భావించింది. రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును స్పీడ్ పోస్ట్‌లో విలీనం చేసింది. అందుకే సెప్టెంబరు 1 నుంచి ఈ సేవను ఇండియా పోస్ట్ అందించలేదు.

**ఎవరిపై ప్రభావం పడుతుంది?**
రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసుతో పోలిస్తే, స్పీడ్ పోస్ట్ సర్వీసు రేట్లు కొంత ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల యూజర్లపై ఆర్థిక భారం పడుతుంది.
రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసు ప్రారంభ ఛార్జీ రూ.25.96 నుంచి రూ.30. దాదాపు 20 గ్రాముల బరువుకు రూ.5 చొప్పున వసూలు చేసేవారు.
స్పీడ్ పోస్ట్ సర్వీసు ప్రారంభ ఛార్జీ రూ.41. దాదాపు 50 గ్రాముల బరువుకు ఈ ఛార్జీని వసూలు చేస్తారు. రిజిస్టర్డ్ పోస్ట్‌తో పోలిస్తే ఇది 20 నుంచి 25 శాతం ఖరీదైంది.
కోర్టులు, లాయర్లు రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును ఎక్కువగా వినియోగించేవారు. దీన్ని లీగల్ ప్రూఫ్ ఆఫ్ కమ్యూనికేషన్‌గా పరిగణించేవారు.
యూనివర్సిటీలు, ఎగ్జామ్ బోర్డులు రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును వినియోగించేవి. అడ్మిట్ కార్డులు, సర్టిఫికెట్లు, హాల్ టికెట్లు, అధికారిక నోటీసులను ఈ సర్వీసు ద్వారా విద్యార్థులు, అభ్యర్థులకు పంపేవారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కువగా రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును వినియోగించేవి. చాలా తక్కువ రేటుకే జిల్లా కేంద్రాల్లోని ప్రధాన కార్యాలయాలకు ఎప్పటికప్పుడు నివేదికలను పంపేవి.
సీనియర్ సిటిజెన్లు, గ్రామీణ ప్రజలు కూడా రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును ఎక్కువగా వినియోగించే వారు. డిజిటల్ మాధ్యమాల కంటే ఇవే విశ్వసనీయమైనవని భావించేవారు.
రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసు ఆగిపోతే పైన మనం చెప్పుకున్న కేటగిరీల వారే ఎక్కువగా ప్రభావితం అవుతారు. ఇకపై వారు ఎక్కువ ఛార్జీని చెల్లించి, స్పీడ్ పోస్ట్ ద్వారా ఆ తరహా సర్వీసును పొందాల్సి వస్తుంది.

**ఎవరికి ప్రయోజనకరం?**
రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయడం వల్ల కస్టమర్లకు లాభమే ఉంటుందని ఇండియా పోస్ట్ వాదిస్తోంది.
స్పీడ్ పోస్ట్ మరింత వేగవంతంగా పోస్ట్‌లను డెలివరీ చేస్తుందని తపాలాశాఖ చెబుతోంది.
డిజిటల్ వేదికల ద్వారా స్పీడ్ పోస్ట్‌ను ట్రాక్ చేసుకునే ఫీచర్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు.
కస్టమర్ సౌకర్యానికి ప్రాధాన్యం లభిస్తుందని తపాలా శాఖ అంటోంది.
తపాలా శాఖ సర్వీసుల అప్‌గ్రేడ్‌లో భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు వెల్లడించింది.

# దేశ అభివృద్ధికి మార్గదర్శిగా కర్తవ్య భవన్

దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడానికి తమ ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గత గత 11 ఏళ్లల్లో పారదర్శకత, సున్నితమైన ప్రజా కేంద్రీకృతమైన పాలనా నమూనాను భారత్ చూసిందని తెలిపారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కర్తవ్య భవన్‌ను మోదీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.
'కర్తవ్య భవన్ దేశ అభివృద్ధికి మార్గదర్శిగా ఉండబోతుంది. దేశానికి కీలకమైన నిర్ణయాలు ఇక్కడ నుంచే తీసుకోబడతాయి. ఈ భవనాల ద్వారా దేశాన్ని పేదరికం నుంచి విముక్తి చేయడంలో ఓ సాధనంగా ఉపయోగపడతాయి. వికసిత భారత్ కూడా సాకారం చేస్తుంది. కర్తవ్య అంటే కేవలం భవనం కాదు. అది కోట్లాది భారతీయుల కలలను సాకారం చేసే పవిత్ర స్థలం. దశాబ్దాలుగా ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం బ్రిటిష్ కాలం నాటి భవనాల్లో కొనసాగింది. వాటిల్లో తగిన విధంగా ఆఫీసులకు అవసరమైన వెలుగు, గాలి, విస్తీర్ణం లేవు' అని మోదీ అన్నారు.
సెంట్రల్ విస్టా ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి కేంద్ర సచివాలయాన్ని నిర్మిస్తోంది. ఇక నుంచి కేంద్ర



హోంశాఖ, విదేశాంగ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పెట్రోలియం, డీఓపీటీ, ఎంఎస్?ఎంఈ శాఖలు కర్తవ్య భవన్ నుంచి కార్యకలాపాలు సాగించనున్నాయి. ఇందులో మొత్తం 10 భవనాలు రానుండగా మూడో భవనం కర్తవ్య భవన్ నిర్మాణం పూర్తైంది. దీనిని సీసీఎస్-త్రీగా వ్యవహరిస్తున్నారు. 1.05 లక్షల చదరపు అడుగుల్లో కర్తవ్య భవన్ నిర్మించారు. ఒకేసారి 600 కార్లను పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇందులో జిమ్, కెఫటేరియా, క్యాంటీన్, చికిత్సా కేంద్రం తదితరాలు ఉన్నాయి. ఒక్కోదానిలో 45 మంది కూర్చునేలా 24 కాన్ఫరెన్స్ హాళ్లు, 67 సమావేశ గదులను నిర్మించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆహ్లాదకరమైన వాతావరణంలో పని చేసేలా అత్యాధునిక వసతులను కల్పించారు. ఏడాదికి 5.34 లక్షల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీసీఎస్-ఒకటి, సీసీఎస్-రెండు భవనాలు వచ్చే నెలకి పూర్తికానున్నాయి. సీసీఎస్-10 భవనం వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తవుతుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ తెలిపింది. 7వ భవనం వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రణాళిక కింద కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొత్త పార్లమెంట్ భవనం, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌ను నిర్మించింది. విజయ్ చౌక్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించి ఉన్న కర్తవ్య మార్గాన్ని అభివృద్ధి చేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌తో పాటు ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌ను కూడా నిర్మించనుంది. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నూతన కార్యాలయం, క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌ను నిర్మించనున్నారు. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ రెండో దశలో ప్రధానమంత్రి కొత్త నివాసాన్ని సైతం నిర్మించనున్నారు.

# రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు

న్యూఢిల్లీ: ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫొటోలు ఉండడం సర్వసాధారణమైన విషయమని, దానిని అనవసర రాద్ధాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలని సుప్రీం కోర్టు బుధవారం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌నూ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 'స్టాలిన్ విత్ యూ(ఉంగలదాన్' కార్యక్రమం విషయంలో అన్నాడీఎంకేకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ ప్రకటనల్లో సీఎం ఫొటో, పేరు ఉండడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవంటూ బుధవారం స్పష్టం చేసింది. గతంలో మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పును కొట్టేసింది. అలాగే పిటిషనర్ అయిన అన్నాడీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు వీసీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధిస్తూ మందలించింది.
మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణ జరిపిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. సంక్షేమ పథకాల ప్రచారంలో సీఎం ఫొటో వాడడం తప్పేం కాదని స్పష్టం చేసింది. చాలా రాష్ట్రాల్లో ఇది జరుగుతోందని గుర్తు చేసింది. అలాగే గతంలో అన్నాడీఎంకే ప్రభుత్వం కూడా ఇదే తరహాలో పథకాలను కొనసాగించిన తీరుపైనా ప్రశ్నలు గుప్పించింది. ఈ క్రమంలో పిటిషనర్ అన్నాడీఎంకే నేత



అయిన షణ్ముగంను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. బతికి ఉన్న వ్యక్తులతో పాటు మాజీ సీఎంలు, పార్టీ నేతలు, పొలిటికల్ పార్టీల పేర్లను సంక్షేమ పథకాలకు పెట్టొద్దని, అందుకు సంబంధించిన ఫొటోలను కూడా వినియోగించవద్దని గతంలో షణ్ముగం పిటిషన్ ఆధారంగానే మద్రాస్ హైకోర్టు తీర్పు వెల్లడించింది. అయితే సుప్రీం కోర్టు మాత్రం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.. "కేవలం ఒక నేతను, ఒక పార్టీనే పిటిషనర్ లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశాలు మేం అర్థం చేసుకోగలం. ఒకవేళ రాజకీయ నిధుల దుర్వినియోగంపై గనుక పిటిషనర్ ఆందోళన చెందితే.. ఆ పథకాల విషయంలో ఆయన కోర్టును




ఆశ్రయించొచ్చు. కానీ, ఆయన అలా చేయలేదు. పైగా తన అభ్యంతరాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లిన మూడు రోజులకే ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు. అందుకే కింది కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌నూ(ఇంకా విచారణ దశలో ఉంది కాబట్టి) మేమే కొట్టిపారేస్తున్నాం" అని సీజే బెంచ్ వ్యాఖ్యానించింది. వారం లోగా తాము విధించిన ఈ సొమ్మును ప్రభుత్వానికి జమ చేయాలని షణ్ముగాన్ని.. అదే సమయంలో ఆ సొమ్మును పేద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ పిటిషన్‌కు సంబంధించిన సుప్రీం కోర్టులో డీఎంకే ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ పీఎస్ రామన్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, డాక్టర్ ఏఎం సింఘ్వీలు హాజరయ్యారు. అన్నాడీఎంకే తరఫున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు.

## ప్రధాని మోదీ చైనా పర్యటన ఖరారు



**ఢిల్లీ**

ప్రధాని మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని చైనాలో పర్యటించనున్నారు. ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సుకు మోదీ హాజరుకానున్నారు. కాగా, 2020 జూన్‌లో జరిగిన భారత్, చైనా జవాన్ల భీకర ఘర్షణ తర్వాత మోదీ చైనాకు వెళ్తుండడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2019లో చైనాలో పర్యటించారు. గల్వాన్ లోయ ఘటన తర్వాత భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. సంబంధాలు పునరుద్ధరించుకోవాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో మోదీ చైనా పర్యటన కీలకమైన ముందడుగు అవుతుందని దౌత్య నిపుణులు అంచనా వేస్తున్నారు. మోదీ చైనా పర్యటన సందర్భంగా చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. మోదీ ప్రధానమంత్రి హోదాలో ఇప్పటిదాకా ఐదు సార్లు చైనాలో పర్యటించారు. దేశ విదేశాల్లో షీ జిన్‌పింగ్‌తో 18 సార్లు సమావేశమయ్యారు.

## ఇండియా కూటమి ఐక్యంగా ఉంది

బిహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఇండియా కూటమి పార్టీలు అన్నీ ఐక్యంగా ఉన్నాయన్నారు. భారతీయులందరి ఓటు హక్కులను కాపాడుకోవడం చాలా ముఖ్యం కాబట్టి ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చ జరపాలని కూటమి పార్టీలన్నీ కోరుకుంటున్నాయని పేర్కొన్నారు. విజయ్ చౌక్‌లో ఇండియా కూటమి నాయకులు బుధవారం సంయుక్త విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్ఐఆర్‌ల వల్ల మైనారిటీలు, దళితులు, ఆదివాసీలు తమ ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఖర్గే అన్నారు. "ఇండియా కూటమి పార్టీలు- బిహార్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నాయి. కానీ ప్రభుత్వం ఇందుకు ఇష్టపడడం లేదు. ప్రజల ఓటు హక్కు దొంగిలించబడకూడదని మేము లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్, ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్నాము. కానీ ఎస్ఐఆర్‌లో అదే జరుగుతోంది."

**ఈసీపై చర్చించకూడదా?**
భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర రాజ్యాంగ సంస్థ కాబట్టి దాని పనితీరుపై పార్లమెంట్?లో చర్చించలేమని కేంద్ర ప్రభుత్వం అంటోంది. లోక్?సభ స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్ కూడా ఇదే అంటున్నారు. కానీ ఆ సూర్యుని కింద ఉన్న ప్రతిదానినీ పార్లమెంట్?లో చర్చించవచ్చని ఖర్గే పేర్కొన్నారు. "మేము ఎస్?ఐఆర్? గురించి చర్చించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. ఓటర్ల జాబితాలో సమస్యలు ఉన్నాయి. ఈసీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఈసీ అప్రజాస్వామికంగా చేస్తోంది. ఒక విధంగా వ్యక్తుల పౌరసత్వంపై సందేహం కలిగించడానికి వారు ప్రయత్నిస్తున్నారు" అని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

**నిరసనలు చేస్తాం!**
ఎస్ఐఆర్ సమస్యపై పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు కొనసాగిస్తామని తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు సాగరికా ఘోష్ అన్నారు. అంతేకాదు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే ప్రజలపై జరుగుతున్న దాడుల గురించి కూడా ఆందోళనలు చేపడతామని ఆమె పేర్కొన్నారు. ఆగస్టు 11న ఇండియా బ్లాక్ పార్టీలు ఈసీ కార్యాలయం వద్దకు మార్చ్ నిర్వహిస్తాయని ఆమె తెలిపారు. ప్రజాస్వామ్యం ప్రాథమిక సూత్రాన్ని ఎలక్షన్ కమిషన్ స్వయంగా ప్రశ్నిస్తోందని, ఈ విషయంలో సుప్రీం కోర్టు మాటలను కూడా ఖాతరు చేయడం లేదని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. మోదీ సర్కార్ ఈ విషయంలో ఏదో దాచాలని అనుకుంటోందని, అందుకే పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించడం లేదని వేణుగోపాల్ విమర్శించారు. ఎస్ఐఆర్ వల్ల మైనారిటీలు, దళితులు, ఆదివాసీలు, ఎంజీ నరేగా కార్మికులు ఓటు హక్కు కోల్పోతున్నారని అన్నారు. అలాగే వలస కార్మికుల హక్కులను ఈసీ లాక్కుంటోందని ఆరోపించారు.

**ఎస్ఐఆర్‌పై చర్చ జరగదు: కిరణ్ రిజిజు**
లోక్‌సభలో ఎస్ఐఆర్‌పై చర్చ జరగకూడదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఎస్ఐఆర్ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉండడమే ఇందుకు కారణం అని పేర్కొన్నారు. తీర్పు పెండింగ్‌లో ఉన్న అంశాలపై సభలో చర్చించడానికి పార్లమెంట్ నియమాలు అనుమతించవని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు ఎన్నికల కమిషన్ వంటి స్వయంప్రతిపత్తి గల సంస్థల పనితీరును పార్లమెంట్?లో చర్చించలేమని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తరాఖండ్ జల ప్రళయం



ఉత్తరాఖండ్ జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు. తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం 8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్టు లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.



# చపాతీ పిండిని ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచి తిరిగి వాడుతున్నారా?

నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ బిజీ లైఫ్‌ని గడుపుతున్నారు. హడావిడి జీవనశైలి కారణంగా చాలా మంది సాయంత్రం రాత్రివేళలోనే రేపటి కోసం కావాల్సిన అల్పాహారం తయారు చేసుకుంటారు. అదే సమయంలో చాలా మంది రాత్రిపూట పిండిని పిసికి ఫ్రిజ్‌లో ఉంచుతారు. తడిపిన పిండిని ఫ్రిజ్‌లో ఎక్కువసేపు ఉంచడం మంచిది కాదని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చాలా మంది రాత్రంతా పిండిని ఫ్రిజ్‌లో ఉంచుతారు. కానీ ఇది సరైన పద్ధతి కాదని అంటున్నారు. నిజానికి పిండిని పిసికి ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల దానిలోని పోషకాలు నశిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిండిని ముందుగానే తడిపి ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆ పిండి మీద బ్యాక్టీరియా, ఫంగస్ త్వరగా వ్యాపిస్తాయని చెబుతున్నారు. ఇది మన ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఆ పిండితో చేసిన చపాతీలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు మొదలవుతాయి. దీర్ఘకాలంలో ఎన్నో సమస్యలు వస్తాయి. వికారం తరచుగా వాంతులు అవ్వడం వంటివి కనిపిస్తూ ఉంటాయి. రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచిన పిండితో చేసిన రోటీ తినడం వల్ల జ్వరం, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు కూడా వస్తాయని చెబుతున్నారు. పేగుల్లోని మంచి బాక్టీరియాకు హాని కలుగుతుంది. ఇది మీ జీర్ణ వ్యవస్థకు విపరీతమైన ముప్పును తెచ్చిపెడుతుంది. విరేచనాలు పొట్ట ఇన్ఫెక్షన్ వంటివి వచ్చే అవకాశం ఉంటుంది. ఫ్రిజ్‌లో ఉంచిన చపాతీ పిండి త్వరగా పేగు ఇన్ఫెక్షన్ కు కారణం అవుతుంది. ఈ పేగులలో బ్యాక్టీరియా, మైక్రోబయోటా సమతుల్యత చెదిరిపోవచ్చు. దీనివల్ల మిమ్మల్ని దీర్ఘకాలం పాటు వేధించే సమస్యలు వస్తాయి. కాబట్టి, మీరు పిసికిన పిండిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే, దానిని 2 గంటల్లోపు మాత్రమే వాడండి. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో చుట్టుపక్కల బ్యాక్టీరియా త్వరగా ఆకర్షితులవుతాయి. కాబట్టి ఈ సమయంలో పిండిని ఎక్కువ సేపు ఫ్రిడ్జ్‌లో ఉంచవద్దు. వర్షాకాలంలో మీరు రోటీ తినాలనుకున్నప్పుడల్లా, తాజా పిండితో చేసిన రోటీ తినడం ఉత్తమం. కాబట్టి పిండిని ఎక్కువసేపు నిల్వ చేయకుండా ఫ్రెష్ గా కలిపి చపాతీలు చేసుకోవడం మంచిది. ఇలా చేస్తే చపాతీలు రుచిగా, ఆరోగ్యకరంగా ఉంటాయి.

# ఈ లక్షణాలు నోటిలో కనిపిస్తే యమ డేంజర్!



ఈ రకమైన క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణమైనవిగా అనిపిస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ప్రజలు తరచుగా వాటిని విస్మరిస్తారు. చికిత్స కష్టంగా మారినప్పుడు, చాలా కేసులు అధునాతన దశలోనే గుర్తించడానికి ఇదే కారణం. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇది మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. ప్రసిద్ధ రాక్ బ్యాండ్ జంక్‌యార్డ్‌కు చెందిన గాయకుడు డేవిడ్ రోచ్ 59 సంవత్సరాల వయసులో మరణించాడు. అతను తల, గొంతు, నోటిని ప్రభావితం చేసే స్క్వామస్ సెల్ కార్సినోమా అనే ప్రమాదకరమైన క్యాన్సర్‌తో బాధపడుతూ ప్రాణాలు వదిలాడు. మొదట్లో, డేవిడ్ జ్వరం, దగ్గు గురించి మాత్రమే వైద్యులను సంప్రదించాడు. దానిని సాధారణ ఇన్ఫెక్షన్ అని భావించాడు. కానీ అతనికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. అది క్యాన్సర్ అని, అది కూడా ప్రమాదనకర స్థాయిలో ఉందని తేలింది. ఈ క్యాన్సర్ చాలా వేగంగా వ్యాపించింది. కొన్ని వారాల్లోనే డేవిడ్ పరిస్థితి క్షీణించింది. విచారకరమైన విషయం ఏమిటంటే, డేవిడ్ తన వివాహం తర్వాత రెండు వారాలకే ఈ వ్యాధి కారణంగా ఈ లోకాన్ని విడిచిపెట్టాడు. ఈ రకమైన క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణమైనవిగా అనిపిస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ప్రజలు తరచుగా వాటిని విస్మరిస్తారు. చికిత్స కష్టంగా మారినప్పుడు, చాలా కేసులు అధునాతన దశలోనే గుర్తించడానికి ఇదే కారణం. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇది మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. లండన్‌లోని చెల్సియా-వెస్ట్‌మినిస్టర్ హాస్పిటల్‌లోని చర్మవ్యాధి నిపుణులు ఒకరు మాట్లాడుతూ, స్క్వామస్ సెల్ కార్సినోమా సాధారణంగా చర్మంపై సంభవిస్తుందన్నారు. చాలా తరచుగా సూర్యకాంతి లేదా హ్యూం వైరస్ కారణంగా అభివృద్ధి చెందుతుంది. కానీ ఇది గొంతు, నోరు, ఊపిరితిత్తులలో కూడా సంభవించవచ్చని చెప్పారు. క్యాన్సర్ లక్షణాల విషయానికి వస్తే, చర్మంపై నొప్పి, మింగడంలో ఇబ్బంది, గొంతులో గడ్డలు, నోటిలో రక్తస్రావం. మీరు ఈ లక్షణాలను మూడు వారాల కంటే ఎక్కువ కాలం ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోండి అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నోటిలో లేదా నాలుకలో మూడు వారాలలోపు నయం కాని పుండ్లు లేదా పూతలు. నాలుక లేదా బుగ్గలపై ఎరుపు లేదా తెలుపు మచ్చలు కనిపించడం. పెదవి లేదా చిగుళ్ళపై నయం కాని ముద్ద. నిరంతర గొంతు నొప్పి లేదా స్వరంలో మార్పు. మింగడంలో ఇబ్బంది లేదా గొంతులో నొప్పి. రక్తంతో కూడిన దగ్గు. నోటి నుండి నిరంతర దుర్వాసన. మీరు ఈ లక్షణాలలో దేనినైనా చాలా కాలంగా గమనిస్తే, దానిని విస్మరించవద్దు.


# కొవ్వును కోసిపడేసే దివ్యాస్త్రం..





ఈ గింజలు బరువు తగ్గడంలో ప్రభావవంతంగా ఉంటాయి, ఫైబర్, ఒమేగా-3 లలో సమృద్ధిగా ఉంటాయి. దీంతో ఓ పద్ధతి ప్రకారం తిన్నారంటే కొన్ని రోజుల్లోనే ఊహించని మార్పులు కనిపిస్తాయి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా.. అనేక రకాల డైట్ టిప్స్, ఆహారాల గురించి వినే ఉంటారు. వీటిని ట్రై చేసి విసిగిపోయారా.. అయితే మీకోసం ఎంతో ప్రయోజనకరమైన ఒక సాధారణ, దేశీయ సూపర్ ఫుడ్‌ను తీసుకొచ్చాం. అవే అవిసె గింజలు. ఇందులో ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న అవిసె గింజలు జీవక్రియను పెంచడమే కాకుండా, కొవ్వును కోసే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. కాల్చిన అవిసె గింజల వినియోగం: అవిసె గింజలను తేలికగా వేయించి పొడిగా చేసి, ప్రతిరోజూ ఒక టీస్పూన్ గోరువెచ్చని నీటితో తీసుకోండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరం కొవ్వు నిల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో అవిసె గింజల నీరు తాగాలి: ఒక టీస్పూన్ అవిసె గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం వడకట్టి ఆ నీటిని తాగాలి. ఇది విషాన్ని తొలగిస్తుంది. జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. స్మూతీ లేదా పెరుగులో కలిపి తినండి: స్మూతీ, పెరుగు లేదా ఓట్స్‌లో అవిసె గింజల పొడిని కలిపి తినండి. ఇది మీకు ఆరోగ్యకరమైన ఫైబర్‌ను ఇస్తుంది. మీరు ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. ఇది అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది. సరైన పరిమాణంలో తినండి: రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల కంటే ఎక్కువ అవిసె గింజలను తీసుకోకండి. అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, ఉబ్బరం ఏర్పడతాయి. ఇది మీకు మరిన్ని సమస్యలను కలిగిస్తుంది. పచ్చి అవిసె గింజలను నేరుగా నమలకండి: చాలా మంది పచ్చి అవిసె గింజలను నమలడం ద్వారా తింటారు. దీని తొక్క గట్టిగా ఉంటుంది. ఇది సరిగ్గా జీర్ణం కాదు, శరీరంలో కలిసిపోదు. గర్భిణీ స్త్రీలు దీనిని తీసుకోకూడదు: మీరు గర్భవతి అయితే, తల్లిపాలు ఇస్తున్నట్లయితే లేదా ఏదైనా ఔషధం తీసుకుంటుంటే, అవిసె గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి. అవిసె గింజలు కొన్ని వైద్య పరిస్థితులలో

# ఈ సూపర్‌ఫుడ్స్‌తో గుండె పదిలం



గతంలో, వయస్సు పెరిగే కొద్దీ గుండె జబ్బులు వచ్చేవి.. కానీ ఇప్పుడు వాటి ప్రభావం చిన్న వయస్సులోనే కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, కొన్ని ప్రత్యేక ఆహారాల సహాయంతో గుండె జబ్బులను నియంత్రించవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి లేదా ఉన్న సమస్యలను మెరుగుపరచడానికి ఏ సూపర్‌ఫుడ్ డైట్‌ను స్వీకరించాలి..? వేగవంతమైన జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కూర్చొని నిరంతరం పని చేసే అలవాటు వల్ల గుండె జబ్బులు వేగంగా పెరిగాయి. గతంలో, ఈ సమస్యలు వృద్ధులలో మాత్రమే కనిపించేవి, కానీ ఇప్పుడు యువత కూడా గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన మాంసం, అధిక ఉప్పు, చక్కెర వినియోగం, ధూమపానం, మద్యం వంటివి గుండెపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. దీనితో పాటు.. ఒత్తిడి, నిద్ర లేకపోవడం కూడా గుండెను బలహీనపరుస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు శారీరక శ్రమకు దూరంగా ఉండి రోజంతా ఒకే చోట కూర్చోవడం లాంటి పరిస్థితులు ఉన్నాయి.. అయితే.. ఈ జీవనశైలి క్రమంగా కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెరను పెంచుతుంది. ఇది తరువాత గుండె జబ్బులకు ప్రధాన కారణం అవుతుంది. అందువల్ల, జీవనశైలిని మార్చడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చు. గుండె శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం.. ఇది శరీరం అంతటా రక్త ప్రసరణను అందిస్తుంది. గుండె బలహీనంగా లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు, అది శరీరంలోని ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది. అలసట, శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి, తలతిరగడం వంటి సమస్యలు మొదట గుండె సమస్యల కారణంగా కనిపిస్తాయి. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయనప్పుడు, మెదడు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు కూడా ప్రభావితమవుతాయి. రక్త ప్రవాహం తగ్గడం వల్ల, ఆక్సిజన్, పోషకాలు అవయవాలకు చేరవు.. ఇది వాటి పనితీరును ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, గుండె ఆగిపోవడం, స్ట్రోక్ లేదా ఆకస్మిక గుండెపోటు వంటి తీవ్రమైన పరిస్థితులు కూడా సంభవించవచ్చు. అందుకే గుండెను సకాలంలో ఆరోగ్యంగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం, ఆహారంలో మార్పులు చేయడం చాలా ముఖ్యం. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ మీ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహారాల గురించి చెప్పారు. గుండె జబ్బులను నివారించడానికి ఆహారం అత్యంత ప్రయోజనకరమైన మార్గం. సరైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, గుండెలో అడ్డంకులు వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. అన్ని రకాల సీజనల్ పండ్లు -ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె సిరలను శుభ్రపరచడంలో సహాయపడతాయి. వాటిలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది.. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. బాదం, వాల్‌నట్‌లలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి.. ఇవి గుండెకు మంచి పోషణనిస్తాయి. అవిసె గింజల్లో లిగ్నన్స్ - ఒమేగా-3 పుష్కలంగా ఉంటాయి.. ఇవి గుండె సిరల వాపును తగ్గిస్తాయి. టమోటాలు, బెర్రీలలో గుండెకు మేలు చేసే ఫైటోన్యూట్రియెంట్లు, లైకోపీన్ వంటి మూలకాలతో సమృద్ధిగా ఉంటాయి. మాంసాన్ని సోయా, టోఫు వంటి తక్కువ కొవ్వు పదార్థాలతో భర్తీ చేయండి.. ఇవి కొలెస్ట్రాల్‌ను పెంచవు. ఆలివ్ నూనెలో మోనో-శాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది గుండె నాళాలను సరళంగా, శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది.

## బిజినెస్ వాయిస్

### రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం..!




ఆర్‌బీఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటిస్తూ, ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. రెపో రేటులో ఎటువంటి మార్పు చేయలేదని అన్నారు. అంటే ఆర్‌బిఐ రెపో రేటు 5.50 శాతం వద్దే ఉంటుంది. ఊహించినట్లుగానే ఆగస్టు పాలసీ సమావేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ అదే నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడుసార్లు వడ్డీ రేట్లను తగ్గించిన తర్వాత ఈసారి రేటు కోతను స్తంభింపజేయాలని ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయించింది. ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్.. ఈసారి మాత్రం ఆలోచించి అడుగులు వేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీ రేట్లను యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ట్రంప్ భారతదేశంపై సుంకాలను విధించిన విధానం, సుంకాలను పెంచుతామని బెదిరింపులు చేస్తున్నారు. దీని స్పష్టమైన ప్రభావం విధాన నిర్ణయాలలో కనిపించింది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో ఆర్‌బిఐ ఎంపిసి ఇప్పటికే పాలసీ రేటును ఒక శాతం తగ్గించింది. అదే సమయంలో జూన్ నెలలో వడ్డీ రేట్లలో 0.50 శాతం కోత జరిగింది. ఆ తర్వాత ఆగస్టు పాలసీ సమావేశంలో ఆర్బీఐ వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. ఆర్‌బీఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటిస్తూ, ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. రెపో రేటులో ఎటువంటి మార్పు చేయలేదని అన్నారు. అంటే ఆర్‌బిఐ రెపో రేటు 5.50 శాతం వద్దే ఉంటుంది. ప్రస్తుత సంవత్సరంలో ఆర్‌బిఐ రెపో రేటును 1 శాతం తగ్గించింది. అంతకుముందు, ఆర్‌బిఐ గవర్నర్ ఫిబ్రవరి నెలలో రెపో రేటును 0.25 శాతం తగ్గించారు. ఏప్రిల్ నెలలో కూడా ఆర్‌బిఐ ఎంపిసి వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. జూన్ పాలసీ సమావేశంలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో 0.50 శాతం భారీ కోత పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది.

### అదానీ పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకున్న అదానీ..

కంపెనీ గౌతమ్ అదానీని ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నుండి నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా మార్చింది. ఇప్పుడు ఆయన కంపెనీ రోజువారీ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనరు. ఆయన పాత్ర బోర్డు స్థాయి వ్యూహాత్మక సలహాకే పరిమితం అవుతుంది. బిలియనీర్, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ కీలక నిర్ణయం తీసుకున్నారు. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్(సెజ్) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని అదానీ పోర్ట్స్ బోర్డు డైరెక్టర్లు మంగళవారం ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించారు. గౌతమ్ అదానీ కంపెనీ కీలక నిర్వహక పాత్ర నుంచి వైదొలిగారని వెల్లడించారు. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ అదానీ దేశంలోనే అతిపెద్ద పోర్ట్ నిర్వహణ సంస్థ అయిన అదానీ పోర్ట్స్‌కు ఇకపై నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ నిర్ణయం ఆగష్టు 5 నుంచే అమల్లోకి వస్తుందని కంపెనీ తెలిపింది. ఆయన ఇకపై కంపెనీ చీఫ్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ అంటే మేనేజిరియల్ పర్సనల్‌గా ఉండరు. ఇంతలో బోర్డు కొత్త డైరెక్టర్‌ను కూడా నియమించింది. కంపెనీ గౌతమ్ అదానీని ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నుండి నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా మార్చింది. ఇప్పుడు ఆయన కంపెనీ రోజువారీ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనరు. ఆయన పాత్ర బోర్డు స్థాయి వ్యూహాత్మక సలహాకే పరిమితం అవుతుంది. గౌతమ్ అదానీ ఇకపై కంపెనీ కీలక నిర్వాహక సిబ్బందిగా ఉండరు. దీని అర్థం ఆయన ఇకపై కంపెనీ పరిపాలనా నిర్ణయాలలో భాగం కాలేరు.

# జియోని వెనక్కి నెట్టేసిన ఎయిర్‌టెల్!




భారతీ ఎయిర్‌టెల్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలను సాధించింది. రూ.5,948 కోట్ల నికర లాభంతో, గతేడాదితో పోలిస్తే 43 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఆదాయం రూ. 49,463 కోట్లకు చేరింది, ఇది 28 శాతం పెరుగుదల. ప్రముఖ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ వరకు) అద్భుతమైన ఫలితాలు సాధించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ రూ.5,948 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికం కంటే 43 శాతం ఎక్కువ. ఎయిర్‌టెల్ ఏకీకృత ఆదాయం కూడా బలమైన పెరుగుదలతో రూ.49,463 కోట్లకు చేరుకుంది. ఒక సంవత్సరం క్రితం జూన్ 2024 త్రైమాసికంలో ఈ సంఖ్య రూ.38,506 కోట్లు. దీని ప్రకారం.. వార్షిక ప్రాతిపదికన ఆదాయంలో 28 శాతం పెరుగుదల ఉంది. ఏటా మాత్రమే కాదు, కంపెనీ ఫలితాలు త్రైమాసిక ప్రాతిపదికన కూడా మెరుగ్గా ఉన్నాయి. జనవరి-మార్చి 2025 త్రైమాసికంతో పోలిస్తే ఈసారి ఆదాయంలో 3.3 శాతం పెరుగుదల ఉంది. ఈసారి టెలికాం రంగంలో లాభాల పరంగా ఎయిర్‌టెల్ బలమైన వృద్ధిని కనబరిచింది. ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు ఉన్న త్రైమాసికంలో, ఎయిర్‌టెల్ రూ.5,948 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది, ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.4,159 కోట్ల లాభం కంటే 43 శాతం ఎక్కువ. ఇక జియో విషయానికి వస్తే.. ఈ త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.324.66 కోట్లు. గత సంవత్సరం ఇదే కాలంలో జియో రూ.312.63 కోట్ల లాభం అందుకుంది. జియో లాభం స్వల్పంగా మాత్రమే పెరిగింది. మనం గణాంకాలను పోల్చి చూస్తే, ఈసారి ఎయిర్‌టెల్ లాభంలో జియోను దాదాపు 18.3 రెట్లు వెనుకబడింది. ఈ త్రైమాసికంలో భారతీ ఎయిర్‌టెల్ కూడా ఆదాయాల పరంగా మంచి పనితీరును కనబరిచింది. ఏప్రిల్-జూన్ 2025 సమయంలో కంపెనీ తన వ్యాపారం ద్వారా రూ.49,463 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గత సంవత్సరం ఇదే కాలంలో సంపాదించిన రూ.38,506 కోట్ల కంటే ఇది 28 శాతం ఎక్కువ. త్రైమాసికం-త్రైమాసిక ప్రాతిపదికన కంపెనీ ఆదాయాలు కూడా 3.3 శాతం పెరిగాయి. మరోవైపు ఈ త్రైమాసికంలో జియో ఫైనాన్షియల్ ఆదాయం రూ.612.46 కోట్లుగా ఉంది. గత సంవత్సరం రూ.417.82 కోట్లతో పోలిస్తే ఇది 46.6 శాతం పెరుగుదల. అంటే జియో వృద్ధి శాతం పరంగా కచ్చితంగా వేగంగా ఉంది, కానీ మొత్తం ఆదాయం గురించి మాట్లాడితే, ఎయిర్‌టెల్ స్కేల్ జియో ఫైనాన్షియల్ కంటే దాదాపు 80 రెట్లు పెద్దది. ఎయిర్‌టెల్ ఆదాయాలు భారతదేశానికే పరిమితం కాలేదు.

# డాలర్ ముందు దేశీయ కరెన్సీ వెలవెల



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేని స్థాయికి దిగజారింది. మంగళవారం 22 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ తొలిసారి 87.88 వద్దకు పతనమైంది. ఒకానొక దశలోనైతే 87.95 స్థాయికి పడిపోవడం గమనార్హం. ఇటీవలి ట్రేడింగ్‌లలో కోలుకున్నట్టే కనిపించినా.. తిరిగి చతికిలపడింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్లకు దిగుమతిదారుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడం రూపాయిని ఒక్కసారిగా బలహీనపర్చిందని మార్కెట్ విశ్లేషకులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని చెప్తున్నారు. సోమవారం ట్రేడింగ్‌లోనూ రూపీ విలువ 48 పైసలు పడిపోయిన సంగతి విదితమే. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ఆపకపోతే భారత్‌పై మరిన్ని సుంకాలుంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు రూపాయిని ఇంకా ఒత్తిడిలోకి నెట్టాయి. ఇప్పటికే భారత్-అమెరికా ట్రేడ్ డీల్ ఎటూ తేలకపోవడంతో అమెరికాలోకి దిగుమతయ్యే అన్ని భారతీయ వస్తూత్పత్తులపై 25 శాతం సుంకాలను గత వారం ట్రంప్ విధించిన విషయం తెలిసిందే. ఇవి ఈ నెల 7 నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే రష్యాతో వాణిజ్యం దృష్ట్యా జరిమానాలూ ఉంటాయని చెప్పిన సంగతీ విదితమే. ఈ క్రమంలో ట్రంప్ మరోసారి సుంకాల హెచ్చరికలు చేశారు. భారీ ఎత్తున టారీఫ్‌లను విధిస్తామని పేర్కొన్నారు. రాబోయే 24 గంటల్లో కఠినమైన ప్రకటనలే ఉంటాయని హెచ్చరించారు. ఇది కరెన్సీ మార్కెట్‌లో రూపాయికి నష్టాలను తెచ్చిపెట్టాయి. ఫలితంగా ఇప్పుడు అమెరికాతో భారత్‌కు ట్రేడ్ డీల్ కుదరకపోతే రూపాయి విలువ ఇంకా పడిపోవచ్చన్న ఆందోళనల్ని ఫారెక్స్ ట్రేడర్లు వ్యక్తం చేస్తున్నారు. డాలర్ ముందు రూపాయి బలహీనపడినకొద్దీ దేశంలోకి జరిగే దిగుమతులు భారంగా మారనున్నాయి. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తూత్పత్తులకు డాలర్ల రూపంలోనే చెల్లించాల్సి ఉంటుంది మరి. దీంతో భారతీయ మార్కెట్‌లో వాటన్నింటి ధరలు పెరిగిపోయి ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ముడి చమురు ధరలు విజృంభిస్తాయి. ఇదే జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇన్నాళ్లూ తగ్గిస్తూవస్తున్న వడ్డీరేట్లు తిరిగి పెరగడం ఖాయం. దాంతో రుణ లభ్యత కష్టమై, ఆయా రంగాలు ప్రభావితమవుతాయని, చివరకు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతి కుంటుపడే ప్రమాదం ఉందని అంటున్నారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్ టెస్ట్ ర్యాంకింగ్స్

## హైదరాబాదీ బౌలర్ సిరాజ్‌కు కెరియర్‌లో అత్యుత్తమ ర్యాంకు..!

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఓవల్‌లో జరిగిన చివరి ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ కారణంగానే టీమిండియా ఆరు పరుగుల తేడాతో గెలవగలిగింది. దాంతో భారత్ సిరీస్‌ను 2-2 సమం చేయగలిగింది. ఐదో టెస్ట్ మ్యాచ్ చివరి రోజున మ్యాచ్, సిరీస్‌ను గెలవడానికి ఇంగ్లాండ్‌కు 35 పరుగులు అవసరం కాగా.. సిరీస్‌ను సమం చేయడానికి భారత్‌కు నాలుగు వికెట్లు అవసరం. ఐదోరోజు సిరాజ్ మూడు వికెట్లు కూల్చి భారత్‌కు విజయాన్ని కట్టబెట్టాడు. సిరాజ్ 12 ర్యాంకులు మెరుగుపరుచుకొని 15వ స్థానానికి చేరుకున్నాడు. హైదరాబాదీ బౌలర్‌కు ఇదే కెరియర్‌లో అత్యుత్తమ ర్యాంకు. ఇంతకు ముందు ఈ ఏడాది జనవరిలో 16వ ర్యాంక్ వరకు చేరాడు. వర్క్ మేనేజ్‌మెంట్ నేపథ్యంలో బుమ్రాకు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే.




ఈ సిరీస్‌లో మూడు మ్యాచులు ఆడిన జస్ప్రీత్ బుమ్రా 889 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ సైతం అత్యుత్తమంగా 59వ ర్యాంక్‌కు చేరుకుదున్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌లో సెంచరీ సాధించి తిరిగి టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. యశస్వి మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 5వ స్థానానికి చేరుకున్నాడు. టాప్-10లో ఉన్న మరో బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఒక స్థానం దిగజారి 8వ ప్లేస్‌కు చేరుకున్నాడు. గాయం కారణంగా పంత్‌కు దూరమైన విషయం తెలిసిందే. దాంతో ఓవల్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ జో రూట్ అద్భుత బ్యాటింగ్ చేయగా.. ప్రస్తుతం బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సెంచరీ హీరో హ్యారీ బ్రూక్ రెండో స్థానానికి చేరుకున్నాడు. బౌలర్లలో ఇంగ్లాండ్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్, జోష్ టంగ్ సైతం కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్స్‌కు చేరుకున్నారు. అట్కిన్సన్ తొలిసారిగా టాప్ 10లోకి ప్రవేశించగా.. టంగ్ 14 స్థానాలు మెరుగుపడి 46వ స్థానానికి చేరాడు.

# బీసీసీఐ వేటు!.. నా ఫ్యామిలీ లాంటిది అంటూ భావోద్వేగం

టీమిండియా హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టగానే గౌతం గంభీర్ సహాయ సిబ్బంది నియామకం విషయంలోనూ తన మాట నెగ్గించుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో వేర్వేరు సమయాల్లో, వేర్వేరు జట్లలో తనతో కలిసి పనిచేసిన ముగ్గురిని కోచింగ్ సిబ్బందిలో చేర్చుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా ఉన్నప్పుడు తనతో కలిసి సహాయక సిబ్బందిలో ఉన్న దక్షిణాఫ్రికా బౌలర్ మోర్నీ మోర్కెల్‌ను.. టీమిండియా బౌలింగ్ కోచ్‌గా తెచ్చుకున్నాడు. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఉన్నపుడు తన అసిస్టెంట్లుగా ఉన్న నెదర్లాండ్స్ మాజీ ఆటగాడు ర్యాన్ డస్కాటే, భారత మాజీ క్రికెటర్ అభిషేక్ నాయర్‌ను టీమిండియాలోనూ అసిస్టెంట్ కోచ్‌లుగా తెచ్చుకున్నాడు.

**వేటు వేసిన బీసీసీఐ**

అయితే, టీమిండియా టెస్టుల్లో వరుసగా విఫలమైన తరుణంలో అభిషేక్ నాయర్‌పై భారత క్రికెట్ నియంత్రణ మండలి వేటు వేసింది. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్న తర్వాత.. అతడికి ఉద్వాసన పలికింది. ఈ క్రమంలో అభిషేక్ నాయర్ మళ్లీ తన సొంతగూటికి చేరుకున్నాడు. ఐపీఎల్-2025లో కోల్‌కతా జట్టు అసిస్టెంట్ కోచ్‌గా సేవలు అందించాడు. ఇటు బీసీసీఐ పొమ్మనగానే.. అటు కేకేఆర్ తనను అక్కున చేర్చుకోవడంపై అభిషేక్ నాయర్ తాజాగా స్పందించాడు.




**నాకు కేకేఆర్ ఫ్యామిలీ లాంటిది**

"కేకేఆర్ నా సొంత కుటుంబం వంటిది. ప్రతి వ్యక్తి తన భావోద్వేగాలను ఫ్యామిలీతోనే పంచుకుంటాడు. నాకు కేకేఆర్ ఫ్యామిలీ. కాబట్టే ఎలా ఇక్కడి నుంచి వెళ్లానో.. అంతే వేగంగా తిరిగి వచ్చేశాను. అన్ని రకాలుగా నేను కేకేఆర్‌కే చెందినవాడిని. ఇది నా ఇల్లు. ఇక్కడే నాకు ఎన్నో అవకాశాలు వచ్చాయి. ఈసారి కూడా అలాగే జరిగింది" అని అభిషేక్ నాయర్ ఉద్వేగానికి లోనయ్యాడు. కాగా ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్ లో యూపీ వారియర్స్‌కు అభిషేక్ నాయర్ మార్గదర్శనం చేయనున్నాడు. ఆ జట్టు హెడ్‌కోచ్‌గా అతడు నియమితుడైనట్లు ఇటీవలే అధికారిక ప్రకటన వచ్చింది.

**ఆ జట్టుకు హెడ్‌కోచ్‌గా..**

ఈ విషయం గురించి అభిషేక్ నాయర్ మాట్లాడుతూ.. "డబ్ల్యూపీఎల్ కేవలం భారత క్రికెట్ మీద మాత్రమే కాకుం డా.. దేశవాళీ క్రికెట్ మీద కూడా ఉంది. తొలి సీజన్ నుంచి ఇప్పటికి చాలా మారింది. ఆదరణ పెరిగింది.అమ్మాయిలు డైవ్ చేస్తున్నారు. మైదానంలో పాదరసంలా కదులుతూ బంతిని ఫాస్ట్‌గా త్రో చేస్తున్నారు. రోజురోజుకీ ఈ లీగ్ అభివృద్ధి చెందుతోంది. ఇందులో భాగం కావడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే.. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3-0తో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన టీమిండియా.. ఆ తర్వాత ఆసీస్‌తో సిరీస్‌లోనూ 3-1తో ఓడిపోయింది. అయితే, తాజాగా ఇంగ్లండ్ పర్యటనలో మాత్రం అదరగొట్టింది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-2తో సమం చేసింది. తద్వారా వరుస పరాజయాల తర్వాత కోచ్ గౌతం గంభీర్‌కు ఉపశమనం కలిగింది.

## స్పోర్ట్స్

### మరోసారి అధ్యక్ష పదవి కోసం పోటీపడనున్న గంగూలీ




టీమిండియా మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ బాస్ సౌరవ్ గంగూలీ మరోసారి బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కోసం పోటీ పడనున్నాడు. ఈ విషయాన్ని అతనే స్వయంగా మీడియాకు వెల్లడించాడు. గంగూలీ 2015-2019 మధ్యలో క్యాబ్ అధ్యక్షుడిగా పని చేశాడు. ఆతర్వాత బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాడు. బీసీసీఐ బాస్ హోదాలో గంగూలీ మూడేళ్లు (2019-2022) ఉన్నాడు. తన హయాంలో గంగూలీ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాడు.ప్రస్తుతం క్యాబ్ అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీ అన్న స్నేహశిష్ గంగూలీ ఉన్నాడు. అతని పదవీకాలం త్వరలోనే ముగియనుంది. స్నేహశిష్‌కు క్యాబ్ అధ్యక్షుడిగా కొనసాగాలని ఉన్నా, లోథా కమిటీ సిఫార్సుల ప్రకారం? అది సాధ్యపడదు. దీంతో సౌరవ్ గంగూలీ బరిలోకి దిగుతున్నాడు. సౌరవ్ గంగూలీకి క్యాబ్‌లో మంచి పట్టు ఉండటంతో అతని ఎన్నిక ఏకగ్రీవమయ్యే అవకాశం ఉంది. గంగూలీ ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసినట్లు తెలుస్తుంది. సెప్టెంబర్ 25న క్యాబ్ వార్షిక సమావేశం జరగనుంది. అంతకుముందే అధ్యక్ష ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం సౌరవ్ గంగూలీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు (ఐపీఎల్) డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా పని చేస్తున్నాడు. ఒకవేళ క్యాబ్ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఈ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.




# అనుష్క శెట్టి 'ఘాటి'.. ట్రైలర్ వచ్చేసింది!

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన ఘాటి ట్రైలర్ చూస్తే గంజాయి నేపథ్యంలో ఈ కథను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. 'ఘాట్లలో గాటీలు ఉంటారు సార్' అనే డైలాగ్‌లో ట్రైలర్‌ను ప్రారంభించారు. ట్రైలర్ చూస్తే అనుష్క మరోసారి అరుంధతి తరహాలో రౌద్రంగా కనిపించింది. ట్రైలర్ చివర్లో 'సీతమ్మోరు లంక దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు గానీ' అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. కాగా.. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రటించారు. ఇప్పటికే పలుసార్లు వాయిదా పడిన ఈ సినిమా వచ్చేనెలలో థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీని తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాకు నాగవెల్లి విద్యాసాగర్ సంగీతమందిస్తున్నారు.



# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త


# నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే



బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యలయం ముందుకు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విచారణ ముగిసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం కేసులో దాదాపు నాలుగున్నర గంటలపాటు విచారణ జరుగగా.. ఈ యాప్స్‌లో ప్రమోషన్స్‌లో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఈడీ విజయ్‌ను విచారించినట్లు సమాచారం. అయితే ఈ విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియా ముందుకు వచ్చి మాట్లాడాడు. బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే. గేమింగ్ యాప్‌కి, బెట్టింగ్ యాప్‌కి అసలు సంబంధమే లేదు. రెండు వేరు వేరు. గేమింగ్స్ యాప్స్ అనేవి కంప్లీట్‌గా లీగల్. సుప్రీం కోర్టుచే గుర్తించబడినవి. ఇవి టాక్స్ కడతాయి. జీఎస్టీ ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన %ూ%23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. దానికి సంబంధించిన ఒప్పందం వివరాలన్నీ ఈడీకి సమర్పించాను అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే ప్రకాష్ రాజ్‌ని ఈడీ విచారించగా, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మిలకు కూడా నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).

# 'వార్2' నుంచి పార్టీ సాంగ్ అప్‌డేట్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా ఈ సినిమాకు నిర్మిస్తుండగా.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేసిన సలామ్ అనాలి అనే పాట అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ పాటకు సంబంధించిన అప్‌డేట్‌ను రేపు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





# నాని అభిమానులు బీ రెడీ.. సర్‌ప్రైజ్ వచ్చేస్తోంది..!

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో ఉన్నారు. వరుస విజయాలతో జోరుగా దూసుకెళ్తున్న నాని, క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటూ తన రేంజ్‌ను మరింత పెంచుకుంటున్నాడు. రీసెంట్‌గా హిట్-3 తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నాని, ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లను ఖాతాలో వేసుకున్నాడు. దసరా తో మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్న నాని, తర్వాత హాయ్ నాన్న తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను మెప్పించాడు. ఆ వెంటనే వచ్చిన సరిపోదా శనివారం తో మరో సక్సెస్‌ను అందుకున్నాడు. ఇప్పుడు హిట్-3 తో వరుసగా నాలుగో విజయం సాధిస్తూ తన సత్తా చాటాడు. ప్రస్తుతం ప్యారడైజ్ అనే భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా, నాని కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 2026 మార్చి 26న విడుదలకు సిద్ధమవుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే లీక్ అయిన నాని లుక్‌కి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ సినిమాతో మరో హిట్ ఖాయమనే అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్ టైర్-2 హీరోలలో నాని ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచారు. బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తూ, వరుస హిట్స్‌తో తన మార్కెట్‌ను భారీగా పెంచుకున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లోనూ మిలియన్ డాలర్ క్లబ్‌ను పలుమార్లు తాకిన నాని, అక్కడ కూడా బలమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నాని సినిమాలకు "మినిమమ్ గ్యారంటీ" అనే ట్యాగ్ ఏర్పడినట్టు అయ్యింది. ఈ స్థాయికి నాని చేరినదానికి ప్రధాన కారణం అతని స్క్రిప్ట్ సెలెక్షన్. భావోద్వేగాలకు పెద్దపీట వేసే కథలు, కంటెంట్‌తో పాటు కమర్షియల్ అంశాలను కూడా సమతుల్యం చేస్తూ సినిమాలను ఎంచుకుంటున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పై అతిభారీ హైప్ క్రియేట్ అయింది. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆగస్టు 8న రిలీజ్ చేస్తున్నట్లో ఓ కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలియజేశారు. తుపాకుల రాజ్యంలో నాని ఎలాంటి విస్ఫోటం సృష్టించి ఆ రాజ్యానికి మకుటం లేని మహారాజుగా ఎదుగుతాడా.. అనే విధంగా ఈ కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ తీర్చిదిద్దడం విశేషం.. ఈ చిత్రంలో రాఘవ్ జుయాల్, సోనాలీ కులకర్ణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com